RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:11 WEDNESDAY ,MAY 13,2026 PAGES:20 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :11 బుధవారం, మే 13, 2026, పేజీలు -20 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## మిషన్ మోడ్‌లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలి

**కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు**

**రైతులకు ఎక్కడా ఇబ్బంది కలగకుండా చూడాలి**

**కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా పర్యవేక్షించాలి**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** మిషన్ మోడ్‌లో పనిచేసి రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ, పురోగతిపై వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వివిధ జిల్లాల్లో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో తలెత్తిన ఇబ్బందులు, సమస్యలపై కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని అధికారులకు స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని సూచించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవడంతోపాటు కొనుగోలు చేసిన -మిగతా2లో



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుపై స్పెషల్ డ్రైవ్

- జూన్ 2న ఆదిలాబాద్ లో ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత ప్రారంభం
- నియోజక వర్గం యూనిట్ గా స్థలాల గుర్తింపు
- ఈనెల చివరిలోగా హైదరాబాద్ లో ఇండ్ల స్థలాలు కలిగిన వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు
- ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సమీక్ష లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో గౌరవ-మిగతా2లో

## నీట్ పేపర్ లీకేజీ, రద్దు..

**కేంద్రంపై కేటీఆర్ తీవ్ర విమర్శలు**

- -విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడుతోందని ఆగ్రహం
- -పరీక్ష రద్దు కేంద్రం వైఫల్యమన్న కేటీఆర్
- -2024లో కూడా ప్రశ్నాపత్రం లీకైందన్న కేటీఆర్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వైద్య విద్య జాతీయ అర్హత పరీక్ష (నీట్-యూజీ) 2026 పరీక్ష రద్దుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. లక్షలాదిమంది విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోందని ధ్వజమెత్తారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా పరీక్ష రద్దు పరిస్థితి రావడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని అన్నారు. ఇది కేంద్రానికి సిగ్గుచేటు అన్నారు. → 2లో

## హైకోర్టును ఆశ్రయించిన బండి సంజయ్ కుమారుడు




- -బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పై పోక్సో కేసు
- -17 ఏళ్ల బాలికను వేధించాడంటూ కేసు నమోదు
- -కేసు కొట్టివేయాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించిన బండి సంజయ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ తనపై నమోదైన పోక్సో కేసును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు 2



## పంట కొనుగోళ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**-మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో కలెక్టర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. జిల్లాల్లో ఎక్కడ సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావలని, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన అన్ని సహాయ, సహకారాలను అందిస్తుందని తెలిపారు. ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందించేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. -మిగతా2లో

## తెలంగాణ నర్సులకు జర్మనీలో ఉపాధి కల్పిస్తాం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలోని నర్సులకు విదేశాల్లో ముఖ్యంగా జర్మనీలో అద్భుతమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని మంత్రి వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యానించారు. -మిగతా2లో




## మంత్రి పొన్నం వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరిం చుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు. -మిగతా2లో

## పుష్ప లాంటి సినిమాను ఇతర రాష్ట్రాల్లో ఆ విధానంలోనే ప్రదర్శించారు



2

- -హీరోలకు, నిర్మాతలకు తెలంగాణ ఎగ్జిబిటర్ల విజ్ఞప్తి
- -ఇతర రాష్ట్రాల్లోని సింగిల్ స్క్రీన్‌లలో పర్సంటేజీ షేరింగ్ విధానంలో ప్రదర్శించినట్లు వెల్లడి
- -పర్సంటేజీ విధానంతో మల్టీప్లెక్సులు ప్రయోజనం పొందుతున్నట్లు వెల్లడి

## హైదరాబాద్‌లో బాలుడిపై వీధికుక్కల దాడి..

- -ఆడుకుంటుండగా విరుచుకుపడిన 10 శునకాలు
- -తలకు తీవ్ర గాయాలు, విషమంగా బాలుడి పరిస్థితి
- -అధికారులు పట్టించుకోవడం లేదంటున్న స్థానికులు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్ నగరంలో వీధికుక్కలు మరోసారి బీభత్సం సృష్టించాయి. ఇంటి బయట ఆడుకుంటున్న ఓ చిన్నారిపై సుమారు 10 వీధికుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి తీవ్రంగా -2లో

## బీఆర్ఎస్ కీలక నేతలతో కేసీఆర్ భేటీ

**ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం నిర్వహించిన కేసీఆర్**
**పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం**
**పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై ఫోకస్**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై ఈ భేటీలో స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై కేసీఆర్ ప్రత్యేక-మిగతా2లో

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



# నీట్ పేపర్ లీకేజీ, రద్దు...

-మొదటిపేజీ తరువాయి: ఎన్డీయే వైఫల్యం విద్యార్థులకు శాపంగా మారిందని అన్నారు. ఏకంగా వందకు పైగా ప్రశ్నలు పరీక్షకు ముందు రోజే లీక్ అయ్యాయని ఆరోపించారు. కష్టపడి చదివిన విద్యార్థుల జీవితాలతో కేంద్రం చెలగాటమాడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో కూడా ప్రశ్నాపత్రం లీకైందని గుర్తు చేశారు. ఎన్డీయే ప్రభుత్వం వైఫల్యం వల్లే మరోసారి అలాంటి పరిస్థితి వచ్చిందని దుయ్యబట్టారు. నీట్ పేపర్ లీకేజీ, పరీక్ష రద్దుపై తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థులు మానసిక వేదనకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లీకేజీతో ప్రతి దశలో మోసాలు కనబడుతున్నాయని విమర్శించారు. నీట్ పరీక్ష వ్యవస్థే పెద్ద కుంభకోణమని, ప్రతి సంవత్సరం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ప్లస్ టూ పరీక్షల్లో స్కోర్ ఆధారంగా ఎంబీబీఎస్ సీట్లు కేటాయించే పాత విధానం తిరిగి అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## హైకోర్టును ఆశ్రయించిన బండి సంజయ్ కుమారుడు

-మొదటిపేజీ తరువాయి: ఈ పిటిషన్‌పై ఈ నెల 14వ తేదీన బుధవారం హైకోర్టు వెకేషన్ బెంచ్‌లో విచారణ జరగనుంది. న్యాయస్థానం ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. కేసు వివరాల్లోకి వెళితే... ఒక 17 ఏళ్ల మైనర్ బాలికను భగీరథ్ వేధిస్తున్నాడంటూ ఆ బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మే 8వ తేదీన హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. అయితే, ఈ ఆరోపణలను భగీరథ్ తరఫున వర్గాలు ఖండిస్తున్నాయి. ఇది కావాలని చేస్తున్న కుట్రగా వారు పేర్కొంటున్నారు. మరో ఆసక్తికరమైన మలుపు ఏంటంటే... ఆ బాలిక, ఆమె తల్లి తనను డబ్బు కోసం బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని భగీరథ్ కూడా ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు అదే రోజు (మే 8) కరీంనగర్ పోలీసులు బాలిక, ఆమె తల్లిపై కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసుల విచారణ ప్రస్తుతం కొనసాగుతోంది.

## పంట కొనుగోళ్లపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

-మొదటిపేజీ తరువాయి: ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందించేందుకైనా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు: మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా రికార్డు స్థాయిలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు కొంత మంది ధాన్యాన్ని తెలంగాణలో కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారని, దీంతో కొన్నిచోట్ల సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. సరిహద్దు రాష్ట్రాల రైతులు ధాన్యం తీసుకురాకుండా సంబంధిత జిల్లా కలెక్టర్లు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరులోగా ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు.

## తెలంగాణ నర్సులకు జర్మనీలో ఉపాధి కల్పిస్తాం

-మొదటిపేజీ తరువాయి: మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక సమావేశంలో 'ట్రిపుల్ విన్' ప్రోగ్రాం వివరాలను వెల్లడించారు. ఈ ప్రోగ్రాం కింద శిక్షణ పొందిన సుమారు 79 మంది నర్సులు త్వరలోనే జర్మనీకి వెళ్లనున్నారని తెలిపారు. జర్మనీలో రోగులతో సంభాషించడానికి జర్మన్ భాష అత్యంత అవసరమని, అందుకే నర్సులకు 'బీ2' స్థాయి వరకు భాషా శిక్షణ ఇప్పిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి విదేశీ విద్యానిధి కింద, అభ్యర్థుల వీసా, ఇతర ఖర్చులపై ప్రభుత్వం 50శాతం సబ్సిడీ అందిస్తోందని హామీ ఇచ్చారు. ఏజెంట్ల చేతిలో మోసపోకుండా, ప్రభుత్వ సంస్థ అయిన 'టామ్‌కామ్' ద్వారా ఈ నియామకాలు పారదర్శకంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జర్మన్ ఇన్‌స్టిట్యూట్ ప్రతినిధులు, శిక్షణ పొందిన విద్యార్థులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. శిక్షణలో ఎదురవుతున్న ఇబ్బందులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## మంత్రి పొన్నం వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు

-మొదటిపేజీ తరువాయి: పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు.

పారదర్శకంగా విచారణ..

'నారీ శక్తి' అని నినాదాలు చేసే బీజేపీ, ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. బాధిత కుటుంబ సభ్యులను భగీరథ్ బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నిజమని తేలితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం, కుల మతాల ప్రభావం లేకుండా పారదర్శకంగా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితుడు ఎంతటి శక్తిమంతుడైనా సరే, బాధితురాలికి తాము అండగా నిలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో బాలుడిపై వీధికుక్కల దాడి..

-మొదటిపేజీ తరువాయి: ఈ దారుణ ఘటన బీఎన్ రెడ్డి నగర్ సమీపంలోని టీచర్స్ కాలనీలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... సిద్దిపేటకు చెందిన ఆద్విక్ అనే బాలుడు వేసవి సెలవుల కోసం టీచర్స్ కాలనీలో ఉంటున్న బంధువుల ఇంటికి వచ్చాడు. సోమవారం ఇంటి సెల్లార్‌లో ఆడుకుంటుండగా, ఒక్కసారిగా 10 వీధికుక్కలు అతడిపై విరుచుకుపడ్డాయి. బాలుడి అరుపులు విన్న స్థానికులు వెంటనే అక్కడికి పరుగెత్తుకొచ్చి కుక్కలను తరిమికొట్టారు. అయితే, అప్పటికే కుక్కలు బాలుడి శరీరంపై తీవ్ర గాయాలు చేశాయి. ఈ దాడిలో బాలుడి తలపై చర్మం ఊడిపోయిందని, తీవ్ర రక్తస్రావం అయిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కుటుంబసభ్యులు వెంటనే చిన్నారిని సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆద్విక్ పరిస్థితి విషమంగా ఉందని, వైద్యులు చికిత్స అందిస్తున్నారని తెలిసింది. ఈ ఘటనతో కాలనీవాసులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. వీధికుక్కల సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, వారి నిర్లక్ష్యం వల్లే ఈ దారుణం జరిగిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మిషన్ మోడ్‌లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలి

-మొదటిపేజీ తరువాయి: కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని సూచించారు. గన్నీ బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవడంతోపాటు కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు గోడౌన్స్ కు తరలించాలని ఆదేశించారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని, అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకూ వెనకాడొద్దన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాలని, ప్రతి అధికారి జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిందేనన్నారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకూ ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. వివిధ ప్రాంతాల్లో గోడౌన్స్ సమస్య ఉన్నట్లు తెలుస్తోందని, అలాంటి ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్లకు సీఎం సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలాచూడాలని సూచించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై కలెక్టర్లు ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి రిపోర్ట్ పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. అకాల వర్షాల సమయంలో కల్లాల వద్ద ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక అధికారిని నియమించాలని, వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు.ప్రతి ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించి కొనుగోలు కేంద్రాల వద్ద సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలిపారు. ప్రతి రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. ధాన్యం లోడింగ్ లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమాలీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలని, అలా చేస్తే తాలు, తరుగు పేరుతో అక్రమాలు జరగకుండా చూడొచ్చని చెప్పారు. లారీల కొరతను అధిగమించేందుకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, ఏ సమస్య వచ్చినా కలెక్టర్లు బాధ్యత తీసుకుని పరిష్కరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపుపై స్పెషల్ డ్రైవ్

-మొదటిపేజీ తరువాయి: మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ.రేవంత్ రెడ్డి గారి సూచన మేరకు రాష్ట్ర అవిర్భావ దినోత్సవమైన జూన్ 2 వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడతను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై ఈ నెల 21 వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.రెవెన్యూ, హౌసింగ్ అంశాలపై జిల్లాల వారీగా ప్రజా ప్రతినిధులతో నిర్వహిస్తున్న సమావేశాల్లో భాగంగా మంగళవారం నాడు హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనసభ స్పీకర్ జి.ప్రసాద్ కుమార్ రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి డి.శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మహ్మద్ అజారుద్దీన్, శాసన మండలిలో చీఫ్ విప్.పి.మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, గత ప్రభుత్వం దూరదృష్టి లేకుండా హైదరాబాద్ నగరానికి దూరంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడం వల్ల జరిగిన నష్టం కళ్లముందే కనిపిస్తున్నదని అటువంటి తప్పు పునరావృత్తం కాకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించే విధంగా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుని స్థలాలను గుర్తించి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాటి ప్రభుత్వం నగరానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో 2బిహెచ్ కె ఇండ్లను నిర్మించి హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న వారికి కేటాయించడం వల్ల తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశ్యంతో ఇండ్లు తీసుకున్న లబ్దిదారులు అక్కడ నివసించడానికి సంసిద్దత వ్యక్తం చేయడం లేదని క్షేత్ర స్థాయి పరిశీలనల్లో స్పష్టమైందన్నారు. ఈ అంశాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గంలోనే ప్రభుత్వ స్థలాలు, మురికివాడలు, భూదాన్, గతంలో వివిధ పథకాల కింద నిర్మించిన ఇళ్ల శిథిలావస్థలో ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ విషయంలో ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు.

ఆ ఇండ్లపై స్పెషల్ డ్రైవ్

2 బిహెచ్ కె ఇండ్లకు లబ్దిదారులను కేటాయించడానికి యుద్ధప్రాతిపదికన స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పూర్తి అయిన వాటికి, వివిధ నిర్మాణ దశల్లో ఉన్న వాటికి ఈ నెలాఖరు కల్లా లబ్దిదారులను గుర్తించాలని, అది కూడా ఆ కాలనీలకు అయిదు నుంచి ఎనిమిది కిలోమీటర్ల లోపు ఉన్న వారినే ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణాలన్నీ పూర్తైన ఇండ్లలో లబ్దిదారులు ఉండేలా చూసేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ కాలనీల్లో మంచినీరు, డ్రైనేజ్, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కల్పనకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ పరిధిలో ఇండ్ల స్థలాలు ఉండి అర్హులైన లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, పనితీరు మెరుగుపడాలని అన్నారు. పీడీలు తమ పరిధిలో గతంలో నిర్మించిన జెఎన్ యుఆర్ఎం, రాజీవ్ గృహకల్ప, వాంబే హౌసింగ్ కాలనీలన్నిటిని సందర్శించాలని స్పష్టంగా నిర్దేశించారు.

అంగుళం అన్యాక్రాంతమైనా సహించేది లేదు

అంగుళం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో యుఎల్ సి భూములు కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా కొంత భాగాన్ని రిజిస్ట్రేషన్ చేశారని , స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధిత సబ్ రిజిస్ట్రార్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శాశ్వత భవనాలు లేని ఆర్డీవో, తహశీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. రెవెన్యూ, ఫారెస్టు సరిహద్దు వివాదాలకు ముగింపు పలికేలా రెండు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరిశ్రమలు ఐటీ శాఖలు, రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డి.శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాల్లో ఇందిరమ్మ ఇండ్ల పథకం ముఖ్యమైనదని అన్నారు. ఇది చాలా పకడ్బందీగా అమలవుతున్నదని ఈ పథకాన్ని ఇదే విధంగా ముందుకు తీసుకెళ్లాలని, పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పేదరికమే అర్హతగా లబ్దిదారుల ఎంపిక చేపడుతున్నామని ఇందులో ఎలాంటి రాజకీయాలకు తావు లేదని స్పష్టం చేశారు. తాము ఎలాంటి భేషజాలకు పోవడం లేదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామన్నారు. కలెక్టర్లు ఈ పథకాన్ని క్షేత్రస్థాయిలో మరింత విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. శాసనసభ స్పీకర్ జి. ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, శాసనసభలో తీసుకున్న నిర్ణయం మేరకు సమావేశాలు నిర్వహించడం పట్ల మంత్రి కి అభినందనలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం చాలా గొప్పగా అమలు అవుతున్నదని, జిల్లా స్థాయిలో కలెక్టర్లు ప్రతివారం ఈ పథకాన్ని సమీక్షించి పేదలకు మేలు కలిగేలా చూడాలన్నారు.

## బీఆర్ఎస్ కీలక నేతలతో కేసీఆర్ భేటీ

-మొదటిపేజీ తరువాయి: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లి ఫాంహౌస్ లో కీలక సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత మార్పులు, భవిష్యత్తు కార్యాచరణపై ఈ భేటీలో స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో, పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయడంపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయడం... జిల్లా, నియోజకవర్గాల వారీగా పార్టీ ఇన్‌ఛార్జుల నియామకం, అలాగే అంతర్గత కమిటీల ఏర్పాటుపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపడానికి ఈ సంస్థాగత మార్పులు దోహదపడతాయని నాయకత్వం భావిస్తోంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, శాసనసభ, మండలి పక్షాల ప్రముఖ నేతలు పాల్గొన్నారు. హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మధుసూదనాచారి, ఎల్. రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, బండ ప్రకాశ్ ముదిరాజ్, వి. గంగాధర్ గౌడ్, జోగినపల్లి సంతోశ్ కుమార్, నారదాసు లక్ష్మణరావు, ఆర్. శ్రవణ్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, టి. జీవన్ రెడ్డి, సోమా భరత్ కుమార్ గుప్తా, సత్యవతి రాథోడ్, రావుల చంద్రశేఖర్ రెడ్డి తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సురేశ్ రెడ్డి, మహమూద్ అలీ, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు మరియు ఇతర రాజకీయ సవాళ్లపై ఈ సమావేశంలో నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రభుత్వ విధానాలపై పోరాటం చేస్తూనే, ప్రజల్లోకి పార్టీని మరింత సమర్థవంతంగా తీసుకువెళ్లేందుకు అవసరమైన ప్రణాళికలను ఈ సమావేశంలో సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా పార్టీ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించాలని, అలాగే జిల్లా పర్యటనల ద్వారా క్యాడర్‌తో నేరుగా మమేకం కావాలని కేసీఆర్ సూచించినట్లు తెలుస్తోంది.

## పుష్ప లాంటి సినిమాను ఇతర రాష్ట్రాల్లో ఆ విధానంలోనే ప్రదర్శించారు

-మొదటిపేజీ తరువాయి: 'పుష్ప' లాంటి సూపర్ హిట్ సినిమాలను ఇతర రాష్ట్రాలలోని సింగిల్ స్క్రీన్‌లలో పర్సంటేజీ షేరింగ్ విధానంలో ప్రదర్శించారని, కానీ తెలుగు రాష్ట్రాలలో ఆ అవకాశం దక్కడం లేదని తెలంగాణ ఎగ్జిబిటర్లు ప్రముఖ హీరోలు, నిర్మాతలను ఉద్దేశించి ఒక ప్రకటన విడుదల చేశారు. ఇండస్ట్రీ బాగుపడాలంటే పర్సంటేజీ షేరింగ్ విధానంలో సింగిల్ స్క్రీన్లు రన్ చేయడం తప్పనిసరి అని తెలిపింది. తెలంగాణ రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ల మనుగడకు టాలీవుడ్ స్టార్ హీరోలు, నిర్మాతల మద్దతును తెలంగాణ ఎగ్జిబిటర్ల అసోసియేషన్ కోరింది. తాము ఎదుర్కొంటున్న పరిస్థితులను ఆ ప్రకటనలో వివరించింది. రెంట్/పర్సెంటేజీ సిస్టం సింగిల్ స్క్రీన్లకు ఇకపై ఆచరణ యోగ్యం కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో సింగిల్ స్క్రీన్లను కాపాడేందుకు పూర్తిస్థాయి పర్సంటేజీ షేరింగ్ విధానం అవసరమని తెలిపింది. ప్రస్తుతం సినిమాలు ఎక్కువ రోజులు ప్రదర్శితం కావడం లేదని, ఎఫ్-2 లాంటి కొన్ని సినిమాలు 8 వారాల పాటు ప్రదర్శితమయ్యాయని గుర్తు చేసింది. ధురంధర్ వంటి బ్లాక్ బస్టర్ సినిమా కూడా థియేటర్లలో తక్కువ వారాలే ఆడిందని తెలిపింది. మారుతున్న కాలాన్ని బట్టి ప్రేక్షకులలో కూడా మార్పు వచ్చిందని వెల్లడించింది. పర్సెంటేజీ విధానంతో మల్టీప్లెక్స్‌లు ఇప్పటికే ప్రయోజనం పొందాయని తెలిపింది. పుష్పలాంటి హిట్ చిత్రాలను ఇతర రాష్ట్రాలలో సింగిల్ స్క్రీన్‌లలో పర్సంటేజీ షేరింగ్ విధానంలోనే ప్రదర్శించినట్లు తెలిపింది. తెలుగు రాష్ట్రాలలోని సింగిల్ స్క్రీన్‌లకు ఈ అవకాశం దక్కకపోవడం అసమానత అవుతుందని పేర్కొంది. కొవిడ్‌కు ముందున్న రెంటల్ విధానాన్ని నిర్మాతలు కొనసాగించడం ప్రస్తుతం భారంగా మారిందని పేర్కొంది. పర్సంటేజీ విధానం కొనసాగించడం పరిశ్రమకు అవసరమని ఆ ప్రకటనలో పేర్కొంది. రిస్క్, రివార్డులను సమానంగా పంచుకోవాలని కోరింది.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు

చండూరు తెలంగాణ పత్రిక మే 12

చండూరు మున్సిపల్ కేంద్రంలో చండూర్ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యోగ అభ్యాసన తరగతులు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. యోగ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు బాల సైదులు, పద్మజ, జ్యోతి, ప్రమీల, సంధ్య, సునీత, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# కొనుగోళ్ల పై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటాం






-అవసరమైతే అన్ని ప్రైవేట్ గోదాములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలి
-కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన పూర్తి చేసి వెంటనే రశీదులు ఇవ్వాలి
-స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించి ఎక్కడా కొరత రాకుండా చూడాలి
-ఖాళీగా ఉన్న ట్రాక్టర్లు, డీసీఎంలు సహా అన్ని వాహనాలను రవాణాకు వినియోగించాలి
-ధాన్యం కొనుగోళ్లపై వచ్చే ప్రతికూల వార్తలకు వెంటనే స్పందించాలి
-జిల్లా కలెక్టర్లు కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలి
-మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి

పెద్దపల్లి, ప్రతినిది మే-12 ( తెలంగాణ పత్రిక )

ధాన్యం, మొక్కజొన్న పంట కొనుగోళ్లపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను హెచ్చరించారు. మంగళవారం మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దనసరి అనసూయ( సీతక్క), అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి ఐడీఓసీ నుండి పాల్గొన్నారు.

-సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ

మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీలు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు కొనుగోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, అవసరమైన పోలీసు సహకారం తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు రశీదులు ఇస్తుండటం వల్ల కోతలు జరుగుతున్నాయని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి రైస్ మిల్లుకు కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం సమర్థవంతమైన అధికారిని నియమించాలని, ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని సీఎం ఆదేశించారు. కొనుగోళ్ల వ్యవహారంపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు సాధారణ విధానాన్ని విడిచి మిషన్ మోడ్‌లో పని చేయాలని, కేవలం కార్యాలయాలకు పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలను జిల్లా కలెక్టర్లు వెంటనే స్పందించి పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. రిజాయిండర్లు క్రమం తప్పకుండా మీడియాకు పంపించాలని సూచించారు. తప్పుడు వార్తలను ఎదుర్కోవడంలో కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజూ వివిధ సమస్యలపై రైతులు రోడ్డెక్కుతున్న పరిస్థితి రావద్దని, రవాణా కోసం నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు.

-పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ

ఈ యాసంగి సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం పెండింగ్‌లో ఉందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు రూ. 3,873 కోట్లను బ్యాంకుల ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,

యాసంగి సీజన్‌లో భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ

రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి, ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ. 4,178 కోట్లను ఆమోదించిందని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగగా, ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు కూడా అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు. అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచామని, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు. హమాలీలు, గన్నీ సంచులు, నిల్వ సామర్థ్యం అంశాలపై కలెక్టర్లతో నిరంతర సమన్వయం కొనసాగుతోందని తెలిపారు. హమాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చెప్పారు. అవసరమైన రవాణా వాహనాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ శ్రీనాథ్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, డీఆర్‌డీఓ కాళిందిని, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ శ్రీకాంత్, ఆర్టీఓ రంగారావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గంగాధర క్షేత్రంలో ఘనంగా అష్టమ వార్షికోత్సవం

ఇల్లంతకుంట మే 12 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గంగాధర క్షేత్రంలో అష్టమ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపకుడు, వేద పండితులు మూగు నాగరాజు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, మహా చండీ హోమం, స్పటిక లింగానికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలు చేపట్టారు. అనంతరం గంగాధర క్షేత్రంలోని మూగు దామోదర శర్మ అన్నదాన సత్రంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు, మూగు నాగరాజు శర్మ, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న ధర్మకాంట సమస్యను వెంటనే పరిష్కరించాలి

-ఆర్కే ప్రొడక్షన్ ఆఫ్ లీగల్ అండ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ చైర్మన్ మహమ్మద్ లాలా



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో గోదాముల వద్ద ధర్మకాంట గత రెండు సంవత్సరాలుగా నిరుపయంగా ఉందని రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని విషయం తెలుసుకుని తన యొక్క టీం సభ్యులతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పలువురు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఇట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనియెడల రైతులతో కలిసి ధర్నాకు దిగుతామని తెలిపారు వీరి వెంట జిల్లా సెక్రెటరీ బండి పరశురాములు, యూత్ ప్రెసిడెంట్ హరీష్, చైర్మన్ శ్రావణ్, ప్రెసిడెంట్ సురేందర్ రైతులు గ్రామస్తులు ఉన్నారు.

## గుండెపోటుతో తంగెళ్లపల్లి వెంకన్న మృతి

-నివాళులు అర్పించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



గూడూరు మండల ప్రతినిధి:- మే 12. (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు తంగళ్ళపల్లి వెంకన్న, మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో గుండెపోటుతో మృతి చెందగా, పార్థివ దేహానికి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని ఓదార్చి, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తెలియజేశారు. వారితోపాటు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్, గూడూరు ఉపసర్పంచ్ చంటి స్వామి, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగేళ్ళపల్లి సునీల్, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో ప్రవేశాలకు విద్యార్థుల ఎంపిక




సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12, తెలంగాణ పత్రిక

2026-27 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలబుల్ పథకంలో భాగంగా పాఠశాలల్లో ప్రవేశాల కోసం మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన డ్రా పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేశారు. 3వ, 5వ, 8వ తరగతులలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధ్యక్షతన పరిశీలించి, గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్టీ కేటగిరీలో సీట్లకు తల్లిదండ్రుల సమక్షంలో డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా 3వ తరగతికి ముగ్గురు అబ్బాయిలు, ఒక అమ్మాయి, 5వ తరగతికి ఒక అబ్బాయి, ఒక అమ్మాయి, 8వ తరగతికి ఒక అబ్బాయిని ఎంపిక చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు త్వరలో కౌన్సిలింగ్ నిర్వహించి, సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించిన అనంతరం ప్రవేశాలు కల్పించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి సంగీత, తదితరులు పాల్గొన్నారు.

## కాళ్ల రామకృష్ణకు 'దళిత రత్న' పురస్కారం - హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు.



తెలంగాణా పత్రిక ములుగు జిల్లా ప్రతినిది మే 12:

సామాజిక సేవలో తనదైన ముద్ర వేస్తూ, అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తున్న మాల మహానాడు ఆఫ్ ఇండియా ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కాళ్ల రామకృష్ణ కి ప్రతిష్టాత్మక దళిత రత్న పురస్కారం లభించింది. ఈ సందర్భంగా హనుమకొండలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజులి రామకృష్ణను ప్రత్యేకంగా అభినందించి, తన చేతుల మీదుగా అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ రామకృష్ణ వంటి యువ నాయకులు సామాజిక బాధ్యతతో పనిచేయడం అభినందనీయమని కొనియాడారు. మాల మహానాడు ఆఫ్ ఇండియా ములుగు జిల్లా కమిటీ సభ్యులుగా ఉంటూ, జాతి అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించి, వెన్నంటి ప్రోత్సహించిన డాక్టర్ పసుల రామ్మూర్తి గారికి రామకృష్ణ గారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తనపై నమ్మకంతో అవార్డును అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు గారికి, మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. అణగారిన వర్గాల కోసం తన పోరాటం నిరంతరం కొనసాగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఆఫ్ ఇండియా ములుగు జిల్లా కమిటీ నాయకులు, ఇతర ముఖ్య ప్రతినిధులు పాల్గొని రామకృష్ణకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేడు సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం - జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణా పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి మే 12:

నేడు బుధవారం సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక ప్రత్యేక విద్య వారోత్సవాలలో భాగంగా పాఠశాల విద్యా కార్యక్రమాల పై ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే11 నుండి మే 17 తేదీ వరకు ప్రత్యేక విద్యా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాలలో భాగంగా, పాఠశాల విద్యా కార్యక్రమాలపై జిల్లాలోని సర్పంచులు,మున్సిపల్ కౌన్సిలర్లకు బుధవారం ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు.శిక్షణా కార్యక్రమంలో పాఠశాలల అభివృద్ధి, విద్యా ప్రమాణాలు, ప్రభుత్వ విద్యా పథకాల అమలులో వంటి పలు అంశాలపై ప్రజాప్రతినిధుల పాత్రపై అవగాహన కల్పించడం జరుగుతుందని జిల్లాలోని ప్రజాప్రతినిధులు అందరూ సకాలంలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## వెన్నం శ్రీకాంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

-కొత్తగూడ, గంగారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



కొత్తగూడ మండల ప్రతినిధి:- మే 12. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా,మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్మన్ గా నియామకమైన వెన్నం శ్రీకాంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ని, జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేసిన కొత్తగూడ, గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బానోత్ రూఫ్ సింగ్, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు







-ఐటీడీఏ ప్రసన్నాంజనేయ స్వామి,అభయ అంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు....

తెలంగాణా పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి మే 12:

ఆలయాలకు పోటెత్తిన భక్తులు,అన్న ప్రసాద వితరణ ఏటూరునాగారం లోని ఐటీడీఏ వద్ద క్రాస్ రోడ్ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయాన్ని హనుమాన్ జయంతి సందర్భంగా సర్వాంగ సుందరంగా పూల మాలలతో,మామిడి తోరణాలతో అలంకరించారు. ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం లో అర్చకులు ఏళ్ళ ప్రగడ సూర్య నారాయణ శర్మ, రాం శర్మ, జస్వంత్ శర్మ ,కమిటీ ఆధ్వర్యంలో, ఇటు ఓడవాడ లోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయం లో ఒకటో వార్డు మెంబెర్ అంగాల వీరన్న కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు , నిర్వహించారు. హనుమాన్ కి అభిషేకం, అర్చనలు, పుష్పార్చన పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. జై హనుమాన్ నామ స్మరణతో ఆలయ ప్రాంగణం ఒక్కసారిగా దద్దరిల్లింది.అన్న ప్రసాదం వేలాది మంది స్వీకరించి హనుమాన్ఆశీస్సులు పొందారు. విచ్చేసిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అలాగే వేసవి తాకిడిని తట్టుకునేందుకు ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం దగ్గర చల్లని మజ్జిగ భక్తులకు అందచేసి దాహార్తిని తీర్చారు. విచ్చేసిన భక్తులు ఆలయ కమిటీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ సమన్వయ కర్తలు వంగమూరి గౌతమ్ కుటుంబ సభ్యులు, వార్డు సభ్యులు నాగవత్ కిరణ్, జనార్ధన్, శ్రావణ్, శంకర్, ఇస్లావత్ శివలింగంప్రసాద్ సాయిబాబా దేవాలయం చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, గంజి రమేష్, జగదీష్, తో పాటు అంజన్న మలా దారులు, మలా విరమణ దారులు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం





-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12, తెలంగాణ పత్రిక

ధాన్యం, మొక్కజొన్న పంట కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్ల పై సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, దానసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంగళవారం సమీక్ష నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని, అవసరమైన అన్ని చట్టాలను వినియోగించి నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీలు, ఉన్నత స్థాయి పోలీసు అధికారులు, రవాణా శాఖ అధికారులు కొనుగోలు ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని, అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో స్థానిక హమాలీలను 100 శాతం వినియోగించు కునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, అవసరమైన పోలీసు సహకారం తీసుకోవాలని స్పష్టం చేశారు. కొన్ని చోట్ల ధాన్యం రైస్ మిల్లులకు చేరిన తర్వాత రైతులకు కోతలు జరుగుతున్నాయని, ఇది ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకూడదని సీఎం స్పష్టం చేశారు.పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ప్రతి రైస్ మిల్లుకు కొనుగోళ్ల పర్యవేక్షణ కోసం సమర్థవంతమైన అధికారిని నియమించాలని, ఆయా అధికారులు ప్రతి రోజూ నివేదికలు పంపించాలని సీఎం ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి వచ్చే ప్రతికూల వార్తలకు రిజాయిండర్లు క్రమం తప్పకుండా మీడియాకు పంపించాలని సూచించారు.ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. కొనుగోళ్ల అంశాన్ని తేలికగా తీసుకునే అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనల ప్రకారం వాహనాలు ఇవ్వని ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లపై అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సీఎం ఆదేశించారు.పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని మాత్రమే నిర్దేశించిందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద 11 లక్షల 52 వేల టన్నుల ధాన్యం పెండింగ్‌లో ఉందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు రూ. 3,873 కోట్లను బ్యాంకుల ద్వారా విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, యాసంగి సీజన్‌లో భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహిం చాలన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 16 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరిగి, ఎకరానికి సగటున 25 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందన్నారు. మొక్కజొన్న కొనుగోళ్ల కోసం రాష్ట్ర మంత్రివర్గం రూ. 4,178 కోట్లను ఆమోదించిందని తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా 8 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరగగా, ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించిన తర్వాత ప్రైవేట్ వ్యాపారులు కూడా అధిక ధరలకు మరో 6 లక్షల టన్నులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 14 లక్షల 90 వేల మెట్రిక్ టన్నుల నిల్వ అవసరం ఉండగా ఇప్పటికే 10 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యాన్ని సిద్ధం చేసినట్లు చెప్పారు.అవసరమైన గన్నీ సంచులు అందుబాటులో ఉంచామని, అంతర్జాతీయ పరిస్థితుల కారణంగా సరఫరాలో కొంత అంతరాయం ఉన్నప్పటికీ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు స్వయంగా గన్నీ సంచులు తీసుకువస్తే డీబీటీ ద్వారా చెల్లింపులు చేస్తున్నామని పేర్కొన్నారు.హమాలీ చార్జీలను ఒక్కో సంచికి రూ. 8.50కు పెంచినట్లు చెప్పారు. అవసరమైన రవాణా వాహనాలను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీసీఎస్ఓ బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బోయినపల్లిలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి, రైతు బీమా చెక్కుల పంపిణీ





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మి, సీఎం సహాయనిధి, రైతు బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మోయినోద్దీన్ మాట్లాడుతూ మండలంలో 57 మందికి రూ.57,06,612ల కళ్యాణలక్ష్మి చెక్కులు, 130 మందికి రూ.35,54,200ల సీఎం సహాయనిధి చెక్కులు అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా వివిధ కారణాలతో మృతి చెందిన ఐదుగురు రైతుల కుటుంబాలకు రైతు బీమా కింద రూ.5 లక్షల చొప్పున చెక్కులు అందజేసినట్లు చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మండలంలో 287 కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొంది దరఖాస్తు చేసుకున్న పలువురికి సీఎం సహాయనిధి చెక్కులు అందజేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బోయిని ఎల్లేష్ యాదవ్, వన్నెల రమణారెడ్డి, కొట్టపల్లి సుధాకర్, భీమరెడ్డి మహేశ్వర్ రెడ్డి, ముదిగంటి సురేందర్ రెడ్డి, నిమ్మ వినోద్ రెడ్డి, జయశీల, అధికారులు, సర్పంచులు, జీపీఓలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొండగట్టులో హనుమాన్ భక్తులకు సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12, తెలంగాణ పత్రిక

కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం లో పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, అరటిపండ్లు, వాటర్ బాటిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆవరణలో హనుమాన్ భక్తులకు అల్పాహారంగా పులిహోర, అరటిపండ్లు అందజేసి సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబురావు చేతుల మీదుగా హనుమాన్ స్వామి భక్తులకు పులిహోర, అరటిపండ్లు పంపిణీ చేశారు. హనుమాన్ జయంతికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎద్దండి రాజు తెలిపారు. భవిష్యత్తులో కూడా అందరి సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దూలం భూమేష్ గౌడ్, మల్కాపురం ప్రశాంత్ గౌడ్, వేముల సతీష్, హరిప్రసాద్, వంగ కృష్ణ, గోంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాలయాల్లోని నాణ్యమైన విద్య

-గోడపత్రాలను ఆవిష్కరించిన అధ్యాపకులు

ముధోల్: 12మే(తెలంగాణ పత్రిక)



ప్రభుత్వ విద్యాలయాల్లోనే నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పవన్ కుమార్ పాండే అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో విద్య వారోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల్లో భాగంగా వారోత్సవాలను ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ వారం రోజులపాటు వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అడ్మిషన్లు పొందాలన్నారు. విద్యార్థులకు కళాశాలలో అన్ని వసతులతో కూడిన విద్య అందుతుందన్నారు. అనంతరం విద్య వారోత్సవాల గోడపత్రాలను అధ్యాపకులు ఆవిష్కరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సంజీవ్, ముస్కు రాజు, ప్రవీణ్ లాల్, రాజ్ కుమార్, అంబదాస్,రవి, యోగేష్,నరేష్, విజయ్, వనజ, సుప్రియ, శివాని లు పాల్గొన్నారు

# ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించాలి





-వసవి కాలం దృష్ట్యా జిల్లా కేంద్రం లో చలివేంద్రాల సంఖ్య పెంచాలి

-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణా పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి మే 12:



బస్ స్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని,వేసవి కాలం దృష్ట్యా మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ములుగు జిల్లా తాత్కాలిగ బస్టాండ్ ఆవరణ పరిసరాలను, ములుగు మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రకృతి వనాన్ని, చలి వేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా తాత్కాలిక బస్ స్టాండ్ ఆవరణ పరిసరాలను పరిశీలించి బస్సుల సమయపాలన, వసతుల కల్పన పలు అంశాలను అడిగి తెలుసుకొని తప్పనిసరిగా ప్రయాణికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పట్టణ ప్రకృతి వనాన్ని పరిశీలించి మొక్కలు ఎండి పోకుండా సమృద్ధిగా నీరు అందించాలన్నారు.వేసవి కాలంలో దృష్టిలో ఉంచుకొని ప్రజలు రద్దీ ఉండే ప్రదేశాలలో మరిన్ని చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ కమిషనర్ జనగాం సంపత్ రెడ్డి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో విద్యుత్ పనులను పరిశీలించిన ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి. ఐ.ఏ.ఎస్



తెలంగాణా పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి మే 12:

తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి ఐ.ఏ.ఎస్ ములుగు జిల్లాలో పలు విద్యుత్ అభివృద్ధి పనులను మంగళవారం పరిశీలించారు. ములుగులో కొత్తగా నిర్మిస్తున్న డిపార్ట్మెంటల్ ఎస్పీఎం షెడ్ పనులను పరిశీలించిన సీఎండీ జూన్ నెలాఖరు నాటికి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రైవేట్ ఎస్పీఎం షెడ్ ను సందర్శించి, ఫెయిల్యూర్ ట్రాన్స్ఫార్మర్ల రికార్డులు, నిర్వహణ విధానం, పనితీరును పరిశీలించారు. ట్రాన్స్ఫార్మర్ మరమ్మతుల ప్రక్రియను మరింత వేగవంతం చేసి రోలింగ్ స్టాక్ పెంచుకోవాలని సూచించారు. ట్రాన్స్ఫార్మర్ల ను రిపేర్లు చేసి త్వరితగతిన అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం 33 కెవి కొత్త లైన్ పనులను సీఎండీ పరిశీలించారు. ఈ లైన్ సుమారు 27 కిలోమీటర్ల అటవీ ప్రాంతం గుండా కర్లపల్లి సబ్ స్టేషన్ నుండి వస్తూ లింగాల కొత్త సబ్ స్టేషన్ కు కలుస్తుందని అధికారులు వివరించారు. అదేవిధంగా పస్రా సెక్షన్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న సెక్షన్ ఆఫీస్ పనులను పరిశీలించి, ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ 33/11 కెవి లింగాలనూతన సబ్ స్టేషన్ ఏర్పాటుతో గుండాల, కొడిశెల లింగాల పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా అందుతుందని సీఎండీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ నాణ్యత మెరుగుపడటంతో పాటు అంతరాయాలు తగ్గుతాయని పేర్కొన్నారు. లో వోల్టేజ్ సమస్య ఉండదని వివరించారు . వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సీఎండీ గారి వెంట సి.ఈ రాజు చౌహాన్ , ఎస్ ఈ ములుగు బేతి బిక్షపతి , ములుగు డీఈ ఆపరేషన్ నాగేశ్వర్ రావు, డీఈ ఎటూరునాగారం పురుషోత్తం డీఈ (ఎంఆర్టీ ఉ సి) సదానందం, ఈఈ సివిల్ వెంకట్రాం , ఏ.డి.ఈ సివిల్ ప్రణయ్ , సందీప్ పాటిల్ తాడ్వాయి ఏ.డి.ఈ రాజేష్ , ములుగు ఏ.డి.ఈ వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు .

# హనుమాన్ జయంతి సందర్భంగా కొదురుపాకలో భక్తులకు చల్లటి నీటి సేవా కార్యక్రమం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12, తెలంగాణ పత్రిక

కొదురుపాక గ్రామంలోని దేవాలయం వద్ద హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు చల్లటి నీరు, వాటర్ బాటిళ్లు, గ్లాసుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతి సందర్భంగా దేవాలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు స్థానిక యువకులు, సేవాభావం కలిగిన వ్యక్తులు కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయానికి వచ్చిన భక్తులకు చల్లటి తాగునీరు అందిస్తూ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ఆలయ దర్శనం అనంతరం విశ్రాంతి తీసుకునే సమయంలో వారికి వాటర్ బాటిళ్లు, గ్లాసుల ద్వారా నీరు అందజేశారు. ఈ సేవా కార్యక్రమం భక్తుల ప్రశంసలు అందుకుంది.ఈ కార్యక్రమంలో ఆవుల లక్ష్మారెడ్డి, కొనుక్కటి తిరుపతి గౌడ్, వెంకటేశం తదితరులు పాల్గొని భక్తులకు స్వయంగా చల్లటి నీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులు “జై శ్రీరామ్ - జై హనుమాన్” నినాదాలతో ఆలయ పరిసరాలను మార్మోగించారు.హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.



# ఎస్సీ సెల్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవి కోసం నామినేషన్



మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) మే 12

మంగళవారం మెదక్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్ష పదవి కోసం చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి గ్రామానికి చెందిన ముత్తిగళ్ళ రామచంద్రం నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సమావేశానికి టిపిసిసి ఎస్సీ సెల్ బందెల్లి రాజా భద్రయ్య, హాజరు కావడం జరిగింది. అదేవిధంగా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆఫీస్ మల్లప్, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిర్జాపల్లి మాజీ సర్పంచ్ పోతరాజు జనార్ధన్, చిన్నశంకరంపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కాడి కళ్ళ మల్లేశం,కర్నే సాయిలు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్, గడ్డం ప్రభాకర్, జిల్లాకు సంబంధించిన సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# హనుమాన్ జయంతి వేడుకలు

**- దేవాలయంలో ప్రత్యేక పూజలు యజ్ఞశీ హోమం**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట
తెలంగాణ పత్రిక మే 12



చిన్న శంకరంపేట మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో హనుమాన్ జయంతి సందర్భంగా మంగళవారం ఆలయాలలో హనుమాన్ నామస్మరణతో మార్మోగింది. ఆలయ పూజారి సంతోష్ పంతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు యజ్ఞ హోమాలు ఘనంగా జరిగాయి. అభయాంజనేయ స్వామి హనుమాన్ ఆలయం చుట్టూ కాషాయ తోరణాలతో కనుల విందుగా కనిపించింది. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమయజ్ఞలు,పంచామృత అభిషేకం, చందనోత్సవం, ఆకు పూజలు వంటి కార్యక్రమాలు ఆలయ కమిటీ నిర్వాహకులు నిర్వహించారు. శ్రీరామ జయ రామ జయ జయ రామ అంటూ భజనలు ఆటపాటలతో భక్తుల మధ్య మార్మోగింది. హోమంపై కోదూరి శ్రీనివాస్ గౌడ్ దంపతులు, బెజగం రాజు దంపతులు, దర్జీ రమేష్ దంపతులు, శ్రీధర్ దంపతులు, శశిధర్లు కూర్చున్నారు. ఈ ఉత్సవాలకు అన్నదాన కార్యక్రమం వద్ల వెంకట రాములు ఉత్సవం కార్యక్రమాలు జరిపించారు. ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో వనం నర్సింలు, లచ్చుల్ సెట్, మేడి గణేష్, శాంతరాం, దాసు, మల్లికార్జున్, తదితరులు ఉన్నారు.

# రేప్ కేసులో నేరస్థునికి పది సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష

ఓదెల/ తెలంగాణ పత్రిక. (మే 12)



ఓదెల మండల కేంద్రంలో అమ్మాయిని బలవంతంగా రేప్ చేసిన కేసులో పది సంవత్సరాలు కఠిన కారాదార శిక్ష 7000 రూపాయలు జరిమానా విధించిన పెద్దపల్లి ప్రిన్సిపాల్ డిస్టిక్ అండ్ సెషన్ జడ్జి సునీత వివరాల్లోకి వెళ్తే ఓదెల గ్రామానికి చెందిన మాచర్ల రాయమల్లు తండ్రి పోషాలు కుల ఎస్ సీ 23.04.2024. రోజు ఉదయం ఫిర్యాదు దారురాలు. కూతురు ఇంటి దగ్గరే ఉంచు ఉపాధి హామీ కూలీ కి వెళ్లడంతో ఒంటరిగా ఉన్న అమ్మాయిని చూసి బలవంతంగా రేప్ చేశారని బాధితురాలు తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై జి అశోక్ రెడ్డి సిఐ సుబ్బారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నేరస్థుని. అరెస్టు చేసి జ్యుడీషియల్ కస్టడికి పంపించారు తదుపరి నేర పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జి సిటీ దాఖలు చేశారు దానికి పెద్దపల్లి జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్ కోర్టు జడ్జి సునీత. నేరం రోజు అయినందున నేరాస్తునికి 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష 7వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ కేసు పెద్దపల్లి టిసిపి భూక్య రామ్ రెడ్డి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ పర్యవేక్షణలో సాక్షలను ప్రవేశ పెట్టడానికి సుల్తానాబాద్ సి ఐ పోనమనేని రంజిత్ రావు పోత్కపల్లి ఎస్ఐ దికొండ రమేష్ కోర్టు కానిస్టేబుల్ పి శ్రీనివాస్ . రాజు యాదవ్ కోటేశ్వరరావు లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అభినందించారు

# ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**మూడు రోజుల పాటు ఉత్సవాల నిర్వహణ.**
**జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.**

తెలంగాణా పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి మే 12:





ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, మూడు రోజుల పాటు ఉత్సవ కార్యక్రమాలు జరగనున్నాయని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాల నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి ఉత్సవాల షెడ్యూల్, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా విశిష్ట సంస్కృతి, సంప్రదాయాలను, ప్రతిబింబించేలా ములుగు సాంస్కృతిక వైభవం ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో, జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాల, జడ్.పి.హెచ్.ఎస్. బాలికల పాఠశాలలో మే 20,21,22వ తేదీలలో మూడు రోజులపాటు క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ స్టాల్స్, గిరిజన నృత్యాలు, కవి సమ్మేళనం పలు అంశాలలో ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలు నిర్వహించే వేదికలను ఎప్పటికప్పుడు శుభ్రపరిచే విధంగా చూడాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం, వంటి అంశాలలో ఎలాంటి లోటుపాట్లు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్లలో సామాజిక పెన్షన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లపై సమగ్ర విచారణ జరపాలి

**-ఏఐఎఫ్‌టీయూ న్యూ డిమాండ్**

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12, తెలంగాణ పత్రిక




సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధిలోని మంజూరైనటువంటి సామాజిక పెన్షన్లు ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూమ్ లపై సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎఫ్ టు యు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్స్ సోమశెట్టి దశరథం సిరిసిల్లలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో డిమాండ్ చేసినారు అర్హులైన పేద ప్రజలు ఎన్నిసార్లు ఇందిరమ్మ ఇళ్ల కోసం సామాజిక పెన్షన్ల కోసం దరఖాస్తు చేసిన అధికారుల చుట్టూ నాయకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగిన మంజూరి కాకపోగా అనర్హులకు మాత్రం మంజూరి అవుతున్నవి శాంతినగర్ లోని పీసుక కనుకవ్వ భర్త సిరిసిల్ల మానేరు డ్యామ్ లో పడి ఆరు సంవత్సరాల క్రితం చనిపోగా కనీసం ఆమెకు వితంతు పెన్షన్ కూడా రాలేదు ఇంకా అనేకమందికి పెన్షన్లు ఇండ్లు రాక అద్దె ఇళ్లలో ఉంటూ నానా అవస్థలు పడుతున్నారని సిరిసిల్ల మున్సిపల్ అధికారులు నిర్లక్ష్య వైఖరి డ్యూటీలో చూపిస్తున్న అలసత్వం ఇలా సామాన్యులకు సంక్షేమ పథకాలు అందకుండా పోతు ఉన్నాయని మున్సిపల్ అధికారుల వద్ద అనవసర సిబ్బంది మరియు రాజకీయ పార్టీ నాయకుల ఇళ్లలో పనుల కోసం మున్సిపల్ సిబ్బందిని ఉపయోగిస్తున్నారని ఆరోపించినారు ఇంకా అనేక మున్సిపల్ అభివృద్ధి పనులలో అక్రమాలు జరిగినాయి అని ఆరోపించినారు ఇంకా ఈ కార్యక్రమంలో గుజ్జ దేవదాస్ సలేంద్రి ఎల్లయ్య రేరా సంధ్య పీసుక కనకవ్వ గర్దాస్ శ్రీనివాస్ బాలరాజులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుండి వెంటనే సస్పెండ్ చేయాలి

**-పోక్సో కేసు నమోదుఐన బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి.**
**-బాధిత మైనర్ బాలికకు వెంటనే న్యాయం చేయాలి.**

తెలంగాణ పత్రిక దమ్మపేట మే 12





కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ మీద మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో ఫోక్సో కేసు నమోదు అయినప్పటికీ ఈరోజు వరకు భగీరథను అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తూ,బండిని కాపాడే ప్రయత్నం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ,బండి సంజయ్ ని కేంద్ర మంత్రి పదవి నుండి సస్పెండ్ చేయాలని, బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మందలపల్లి ఎక్స్ రోడ్లు లో, జాతీయ రహదారి మీద బిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ మాట్లాడుతూ 17 ఏళ్ల బాలికపై ఇంతటి దారుణం జరిగితే, మూడు నెలల నుండి బాధితురాలి కుటుంబం ఎఫ్ఐఆర్ నమోదు చేయించడానికి పోలీసు స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది? కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? పోక్సో కేసుల్లో పేద ప్రజలకు ఒక న్యాయం,నేతల కుటుంబాలకు మరో న్యాయమా? "బేటీ బచావో" అనేది కేవలం బీజేపీ నినాదమేనా, లేక నిజంగా బాధితురాలికి న్యాయం జరుగుతుందా ప్రధాని నరేంద్ర మోదీ బాధితురాలికి అండగా నిలవాల్సింది పోయి... మీ కాంగ్రెస్ పాలనలో బాధిత మైనర్ బాలికపైనే రివర్స్ కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసం రాహుల్ గాంధీ అనీ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు సోయ్యం విరభద్రం, నాయకపోడు సంఘం రాష్ట్ర నాయకులు రావుల శ్రీనివాసరావు, సర్పంచ్ యాట్ల రామదాసు,వార్డు సభ్యులు దారా రాము,మాజీ మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన ఏసుబాబు, నియోజకవర్గ మాజీ యూత్ కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు,మాజీ మండల యూత్ అధ్యక్షులు మండవ సత్య,పండు,నాయకులు అబ్దుల్ జిన్నా,చీకటి రామయ్య,మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రావూరి వీరయ్య,వెలుగోటి మహేష్,మండల యాదవ సంఘం నాయకులు తాళ్ల వెంకటేశ్వరావు,పాకనాటి శ్రీనివాసరావు,వల్లెపు నాగేశ్వరావు,సున్నం శ్రీనివాసరావు,కొండ్రముచ్చు నాగరాజు, వీర సత్యనారాయణ,గుత్తి శ్రీనివాసరావు,పాకనాటి శ్రీనివాసరావు,డేరంగుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: సీఐటీయూ ధర్నా

దమ్మపేట తెలంగాణ పత్రిక మే 12




దమ్మపేట:-డిమాండ్స్ డే సందర్భంగా బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సి ఐ టి యు మండల కమిటీ అద్వర్యం లో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా ఉపాద్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కార్మిక వర్గం ప్రాణాలర్పించి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం సవరించి కార్మికులను కట్టు బానిసలుగా చేసే లేబర్ కోడ్ లను తెచ్చిందని, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఫలితాలు తర్వాత అమలు చేయటానికి కంకణం కట్టుకుందని అన్నారు. కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చే.నూతన లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని. ఉద్యోగ భద్రత కల్పించాలని 8 గంటల పని దినాలు అమలు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని. ఈఎస్ఐ పీఎఫ్ బోనస్ సౌకర్యం కల్పించాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సామాజిక భద్రత కల్పించి 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు పదివేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని. ఇల్లు లేని అసంఘటిత రంగ కార్మికులకు ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు విజయలక్ష్మి కార్తీక్ యుగంధర్ సత్యవతి ఈశ్వరమ్మ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎగిరే పావురమా అనే పాటను ఆవిష్కరించిన ఎస్సై దికొండా రమేష్

ఓదెల/తెలంగాణ పత్రిక (మే 12)





ఓదెల మండలం గుంపుల గ్రామంలో కర్రు సుదర్శన్ రచించిన "ఎగిరే పావురమా" అనే సామాజిక సందేశాత్మక పాటను పోత్కపల్లి ఎస్ఐ రమేష్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ పాటను ప్రముఖ గాయకుడు గర్జన ఆలపించగా, విల్సన్ సంగీతాన్ని అందించారు. సమాజంలో పెరుగుతున్న కుల వివక్ష, అక్రమ సంబంధాల కారణంగా జరుగుతున్న హత్యలు, యువత చెడు మార్గంలో నడవడం, కుట్రలతో ప్రపంచ యుద్ధ పరిస్థితులు వంటి అనేక సమకాలీన అంశాలను ఈ పాటలో ప్రతిబింబించారు. శాంతి, మానవత్వం మరియు ప్రేమకు ప్రతీకగా పావురాన్ని దూతగా తీసుకొని సమాజానికి బలమైన సందేశాన్ని రచయిత కర్రు సుదర్శన్ అందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ సమాజంలో చైతన్యం కలిగించే ఇలాంటి పాటలు మరింత రావాలని కోరారు. గ్రామ సర్పంచ్ సమ్మక్కతో కలిసి రచయిత సుదర్శన్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇంకా మంచి సామాజిక అవగాహన కలిగించే పాటలు రాయాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాకేష్ వర్మ, జీపీఓ సదయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పొగుళ్లపల్లి పిఎసిఎస్ లో కొలువుదీరిన పాలకమండలి

**-పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన దేశిడి శ్రీనివాస్ రెడ్డి**

**-పాత పాలక మండలికే హైకోర్టు గ్రీన్ సిగ్నల్, ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం**

కొత్తగూడ మండల ప్రతినిధి:- మే 12.(తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం పొగుళ్ల పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) లో నెలకొన్న అనిశ్చితికి తెరపడింది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో పాత పాలక మండలి వర్గమే తిరిగి బాధ్యతలు చేపట్టింది. సొసైటీ చైర్మన్‌గా దేశిడి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. పీఏసీఎస్ పాలక మండలి పదవీ



కాలం ముగియక ముందే, పిఎసిఎస్ పాలకమండలు లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడంతో, న్యాయస్థానాన్ని ఆశ్రయించిన పిఎసిఎస్ పాలక వర్గం. ఎన్నికలు నిర్వహించే వరకు లేదా తదుపరి ఆదేశాలు వచ్చే వరకు పాత పాలక వర్గాన్నే కొనసాగించాలని ఉన్నత న్యాయస్థానం స్పష్టమైన తీర్పునిచ్చింది. కోర్టు ఉత్తర్వుల మేరకు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత పిఎసిఎస్ పాలకవర్గాన్ని కొనసాగింపు చర్యగా ఆదేశాలను జారీ చేయడంతో, నేడు పోగుల్ల పల్లి పిఎసిఎస్ చైర్మన్ గా దేశిడి శ్రీనివాస్ రెడ్డితో పాటుగా, పాత డైరెక్టర్లు అందరూ తిరిగి తమ పదవుల్లో చేరారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని, సంఘం అభివృద్ధికి డైరెక్టర్ల సహకారంతో కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, పిఎసిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పై అభినందన వేడుక

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 12

విద్యా నగర్ పంచాయతీ ఎన్ కె నగర్ లోని కమ్మ కళ్యాణ మండపంలో కొత్తగూడెం కమ్మ సంఘం అధ్యక్షుడు బిక్క సాని నాగేశ్వరరావు అధ్యక్షతన తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా 40 ఏళ్ల రాజకీయ ప్రస్థానం ఆత్మీయ వేడుక సమావేశం నిర్వహించారు. ఆత్మీయ వేడుక సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, మేయర్ గణేష్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సీతారాములు మోత్కూరి ధర్మారావు మాజీ జడ్పీ చైర్మన్ గడిపల్లి కవిత, జె బి పి పార్టీ నాయకులు ఎర్ర కామేష్, మాజీ ప్రజాప్రతినిధులు.. విద్యా సంస్థల అధినేతలు పట్టణ ప్రముఖులు తుమ్మల అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మంత్రికి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ దశాబ్దాల



రాజకీయ ప్రస్థానంలో మచ్చలేని నాయకుడిగా తుమ్మల నాగేశ్వరరావు ఉండటం చాలా అరుదైన అంశంగా భావిస్తున్నానని తెలిపారు. రాష్ట్రంలోనే అవినీతి రహిత ఆదర్శ నేతగా తుమ్మల నాగేశ్వరరావు చెరగని ముద్ర వేశారన్నారు. అభివృద్ధి సంక్షేమానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మారుపేరుగా నిలుస్తారని.. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి తుమ్మల నాగేశ్వరావు చేసిన కృషి మరువలేనిదన్నారు. నలుగురు ముఖ్యమంత్రుల క్యాబినెట్ లో మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన నేపథ్యంలో తాను చేపట్టిన ఏ మంత్రిత్వ శాఖనైనా సమర్థవంతంగా నిర్వహిస్తారని, ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి తుమ్మల నాగేశ్వరావు తోడ్పాటు ఎంతో ఉందన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ మంత్రి తుమ్మల ఆలోచనే అన్నారు. డాక్టర్ మనోహర్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, జిల్లా కలెక్టరేట్, కిన్నెరసాని మంచినీటి పథకం, భద్రాచలంలో కరకట్ట నిర్మాణంలో మంత్రి తుమ్మల కృషి ఉందన్నారు. వామపక్ష పార్టీలకు తుమ్మల నాగేశ్వరరావు ప్రాధాన్యత ఇచ్చేవారని, వామపక్ష పార్టీలతో పొత్తు ధర్మానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిన నేత తుమ్మల నాగేశ్వరరావు అని కొనియాడారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయురారోగ్యాలతో ఉండాలని,మున్ముందు రాష్ట్ర అభివృద్ధికి, ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఘనంగా 'అంతర్జాతీయ నర్సుల దినోత్సవం'

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక మే 12

కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. రోగుల సేవలో నిరంతరం శ్రమిస్తూ, వైద్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న నర్సుల అంకితభావాన్ని ఈ సందర్భంగా యాజమాన్యం మరియు వైద్య బృందం కొనియాడారు. కార్యక్రమ విశేషాలు: ఆధునిక నర్సింగ్ వ్యవస్థకు పునాది వేసిన ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేయడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ప్రతిజ్ఞ: నర్సింగ్ సిబ్బంది అందరూ తమ వృత్తి పట్ల నిబద్ధతతో ఉంటామని, రోగులకు నిరంతరం సేవలందిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. పురస్కారాల ప్రదానం: విధి నిర్వహణలో ఉత్తమ



ప్రతిభ కనబరిచిన పలువురు నర్సులకు ఆసుపత్రి ఉన్నతాధికారులు 'ఉత్తమ నర్స్' అవార్డులను అందజేశారు. ప్రసంగాలు: ముఖ్య అతిథిగా విచ్చేసిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంఓ) మాట్లాడుతూ.. "వైద్యుడు చికిత్స అందిస్తే, ఆ చికిత్స విజయవంతం కావడంలో నర్సుల సేవలు ఎంతో కీలకం. సింగరేణి కార్మికుల ఆరోగ్య



సంరక్షణలో మీ పాత్ర వెలకట్టలేనిది," అని ప్రశంసించారు. ముఖ్య అంశాలు: నర్సుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సింగరేణి ఆసుపత్రి నర్సింగ్ సూపరింటెండెంట్లు, వైద్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బండి సంజయ్ కు రేవంత్ సర్కార్ అండ మైనర్ బాలికపై అత్యాచారం అత్యంత ఘోరం

**-ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై నరోత్తం**

జహీరాబాద్ ప్రతినిధి మే 12(తెలంగాణ పత్రిక )

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆయన కుమారుడు భగిరథ పై నమోదైన ఫోక్సో కేసును నీరు గార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి,బండి భగీరథ మైనర్ బాలికపై అత్యాచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముఖ్యమంత్రి హోంశాఖను తనవద్దే ఉంచుకొని పట్టించుకోకపోవడం చాలా దారుణం.మైనర్ బాలికపై అఘాయిత్యాలకు పాల్పడ్డాడన్న ఆరోపణలతో భగీరథపై ఎఫ్ఐఆర్



నమోదుచేసి మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు అరెస్ట్ చేయకపోవడంలో అర్థమేమిటి ముఖ్యమంత్రి ఆదేశాలతోనే పోలీసులు అరెస్ట్ చేయడంలో జాప్యం చేస్తున్నారు బాలికను వారి కుటుంబ సభ్యులను పోలీసులు బెదిరిస్తూ ఫోక్సో కేసు కాకుండ సాదారణ కేసుగా మార్చి కేసును నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి.మంత్రుల కొడుకులకు ఒక న్యాయం ఇతరులకు మరో న్యాయమా ప్రజలకు చట్టాలపై ఉన్న నమ్మకం దెబ్బ తినకుండా ఉండాలంటే పోలీసులు తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వహించి భగీరద్ ను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయకులు యస్ గోపాల్ నబిసాబ్ తదితరులు ఉన్నారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

**-మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు**

చండూర్ తెలంగాణ పత్రిక మే 12

చండూరు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తొలగించాలని డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో చాలామంది బెల్ట్ షాపులను నిర్వహిస్తున్నారని, బెల్ట్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడం వల్ల మున్సిపాలిటీలో రోడ్డు ప్రమాదాలు, గొడవలు, కొట్లాటలు జరిగి శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని అన్నారు. ఎక్సైజ్ అధికారులు, పోలీస్ శాఖ వారు బెల్ట్ షాపులపై నిఘా పెట్టాలని, నిర్వహించిన వారిపై కేసులు పెట్టి, జరిమానాలు విధించి, బైండోవర్లు చేయాలని అన్నారు. చండూరు మున్సిపాలిటీ పరిధిలో చాలా వీధులలో బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయని,



ఉదయం 05:00 గంటల నుండి మద్యం సేవించి చాలామంది మద్యానికి బానిసలు అయ్యారని అన్నారు. మద్యానికి బానిస కాకుండా కుటుంబాలు మరియు సమాజం బాగుండాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నిత్యం బెల్ట్ షాపుల నివారణకు పోరాటం చేస్తున్నారని గుర్తు చేశారు. వీరి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి సుష్మా వెంకన్న, తేలుకుంట్ల రాజకుమారి శేఖర్, కలిమికొండ పారిజాత జనార్ధన్, జెల్ల ధనమ్మ శ్రీనివాసులు,బుషిపాక వాసు, కటకం రమేష్, కొండ్రెడ్డి మధు, సామ సుజాత యాదవ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, ఖలీల్, సలీమా షరీఫ్, మొగదాల వెంకన్న ఉన్నారు.

# అంతర్జాతీయ నర్సుల దినోత్సవం శుభాకాంక్షలు

**-మర్రిగూడెం పల్లెలకు... ఆరోగ్య సురక్షిత**



గంగారం మండల ప్రతినిధి:- మే 12. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, తెల్లవారకముందే అడవి ఊరి బాట... పట్టి, ప్రతి గడప తట్టి... రోగుల్లో తన అమ్మానాన్నలను చూసుకుంటూ.. సేవ చేస్తున్న త్యాగమూర్తి ఆమె. సొంత వాళ్లు కూడా పలకరించని స్థితిలో ఉన్న వృద్ధులకు ఒక బిడ్డలా మారి, చేతి స్పర్శతో ధైర్యాన్ని నూరిపోస్తోంది. అమ్మలాగా ఆదరిస్తున్న సురక్షిత. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం కోమట్లగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మర్రిగూడెం పల్లెలకు ప్రాణ వాయువులా మారారు. ఎం ఎల్ హెచ్ పి. సురక్షిత. ?ప్రతి రోగిలోనూ తన అమ్మానాన్నలను చూసుకుంటూ, సొంత వాళ్ళ కంటే మిన్నగా ఆమె అందిస్తున్న సేవలు కన్నీళ్లు తెప్పిస్తాయి. మారుమూల ప్రాంతాల్లో గిరిజన ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా, తన సుఖాలను త్యాగం చేసి, ఆమె చేస్తున్న ఈ పోరాటం వెలకట్టలేనిది. సురక్షిత చిందేస్తున్న ప్రతి చెమట చుక్క... మర్రిగూడెం ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచం. ఇలాంటి సేవా దృక్పథం ఉన్న నర్సులందరికీ, గంగారం మండల ప్రజలు అందరూ అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# తడకమళ్ళలో ఘనంగా లింగమంతుల జాతర

**-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్**



మిర్యాలగూడ ప్రతినిధి//మే 12:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో లింగమంతుల స్వామి చౌడమ్మ తల్లి జాతర మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు భక్తులతో కలిసి దేవాలయాలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు మహిళలు సామూహిక బోనాలు సమర్పించారు అనంతరం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుండు నరేందర్ గ్రామ సర్పంచ్ మేక సైదులు ఉప సర్పంచ్ కుసుమ సుదర్శన్ రెడ్డి వార్డు మెంబర్స్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ధవాఖానలో ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం వేడుకలు

**-జిల్లా కో - ఆర్డినేటర్ డాక్టర్ చింతా రమేష్, సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న నాయక్ ల ఆధ్వర్యంలో**





గూడూరు మండల ప్రతినిధి:- మే 12. (తెలంగాణ పత్రిక):-

మహబూబాబాద్ జిల్లా, సిస్టర్ డే సందర్భంగా ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం గూడూరులో, జిల్లా కోనేటర్ డాక్టర్ చింత రమేష్, సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న నాయక్, డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నవత ల ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి, ప్రభుత్వ దవాఖానాలోని నర్సులందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేసి, ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం వేడుకలను నిర్వహించారు. తదానంతరం నర్సులు అందరు కలిసి జిల్లా కో - ఆర్డినేటర్ డాక్టర్ చింత రమేష్, సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న నాయక్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్ సిస్టర్స్ ఇందిరా, బేబీ, సునీత, సుజయ, మంజుల, అనురాధ, మేరమ్మ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ రాజీనామా చేయాలి

-దోమకొండ మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్



కామారెడ్డి ,మే 12 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తమ పదవికి రాజీనామా చేయాలని మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండలో మండల కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఆయన కొడుకు బండి భగీరథ్ ను పోక్సో కేసులో అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆశ బోయిన శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి తిరుమల్ గౌడ్, సర్పంచులు ఐరేని నర్సయ్య, నత్తి సంజీవ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అనంతరెడ్డి, దోమకొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు, ఏఎంసీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, పోగులు సాయిలు, మండల నాయకులు నర్సారెడ్డి, శంకర్ రెడ్డి, సిద్ధారెడ్డి, నల్లపు శ్రీనివాస్, కొండ ఆంజనేయులు, నయీమ్, సుధాకర్, మల్లేశం, రాజు, నరేష్, ఈశ్వర్ గౌడ్, నర్సింలు, నరేష్ రెడ్డి, మమ్మద్, బాల్ రాజు, బత్తిని సిద్ధరాములు, కలీం, పెంటయ్య, సాకలి నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ నింజ్ భూములపై హైకోర్టు ఆదేశాలు అమలు చేయాలి



జహీరాబాద్ ప్రతినిధి మే 12(తెలంగాణ పత్రిక )

నింజ్ (NIMZ) పరిధిలోని రైతులకు వాస్తవ మార్కెట్ ధరల ఆధారంగా నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ మంగళవారం ప్రజావాణిలో ఆర్డీవో దేవుజాకు వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బి రాంచందర్ మాట్లాడుతూ భూసేకరణ విషయంలో హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను (W.P. No.14183/2026) చేశారు రైతులతో చర్చలు పూర్తయ్యే వరకు ఎలాంటి బలవంతపు చర్యలు చేపట్టవద్దని కోరారు.

# అనసూయ మాత సంస్మరణ సభ

జహీరాబాద్ ప్రతినిధి మే 12(తెలంగాణ పత్రిక )



ఝరాసంగం మండలం బర్దిపూర్ లోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన మాతృమూర్తి అనసూయ మాత సంస్మరణ సభను ఈ నెల 13న నిర్వహిస్తున్నట్లు దత్తగిరి ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అల్లాడి వీరేశం తెలిపారు సభకు వివిధ రాష్ట్రాలకు చెందిన పీఠాధిపతులు మంత్రులు ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు సభ ఏర్పాట్లు ఇప్పటికే ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం ఐదుగురు దుర్మరణం



జహీరాబాద్ ప్రతినిధి మే 12 (తెలంగాణ పత్రిక )

జహీరాబాద్ బీదర్ సరిహద్దు కర్ణాటకలోని బీదర్ జిల్లాలో మంగళవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జహీరాబాద్- బీదర్ రహదారిపై కర్ణాటకకు చెందిన ఆర్టీసీ బస్సు బైక్కు ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే ఐదుగురు మృతి చెందారు. మృతుల్లో తెలంగాణలోని జహీరాబాద్ మిర్జాపూర్(బి)కి చెందిన ఇద్దరు యువకులు ఉన్నట్టు గుర్తించారు బస్సులోని 10 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి క్షతగాత్రులను బీదర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# మిషన్ భగీరథ అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం

-తాగునీటి సమస్యల పరిష్కారానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి

-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం ఆర్సి మే 11 (తెలంగాణ పత్రిక)

కూనంనేని సాంబశివరావు మంగళవారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తాగునీటి సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజా దాహార్తిని తీర్చేందుకు అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ఓవర్ హెడ్ ట్యాంకులు, రిజర్వాయర్లు, పైపులైన్ల నిర్మాణాలు, బోర్ల తవ్వకాల పనుల పురోగతిని అధికారులతో సమీక్షించిన ఎమ్మెల్యే, పనుల్లో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తాగునీటి అవసరాల కోసం నిధుల మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రచారం చేసిన మిషన్ భగీరథ పథకం క్షేత్రస్థాయిలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నిధుల కొరతను సాకుగా చూపుతూ ప్రజలను



ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. నీటి సమస్యల పరిష్కారం కోసం తాను ప్రభుత్వానికి సమర్పించిన ప్రతిపాదనలను పట్టించుకోకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవి కాలంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నుంచి నిధుల మంజూరుపై ఒత్తిడి తెస్తామని, అయితే అందుబాటులో ఉన్న వనరులతో ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో గుర్తించి వెంటనే పరిష్కరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం వైఫల్యం కొనసాగితే ప్రజాక్షేత్రంలో ఎండగడతామని తెలిపారు. సమీక్షా సమావేశంలో అధికారులు తిరుమలేశ్, శివయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం... పలు ప్రమాదాలతో కుటుంబాలు విచ్ఛిన్నం..







-రోడ్లపై వరుస ప్రమాదాలు.. పట్టించుకోని అధికారులు..

-వల్బాపూర్లో అంబేద్కర్ సాక్షిగా రోడ్డుపై మొక్కజొన్న, వరి ధాన్యం ఆరబోత..

-ప్రమాదాలపై అవగాహన కల్పించని పాలకవర్గాలు..

-ఆరబోతకు వ్యతిరేకంగా గ్రామ సభలో తీర్మానాలు చేయాలని వాహనదారులు వేడుకోలు..

వీణవంక ప్రతినిధి, మే 12 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాలలో రైతులు ఎన్నిసార్లు ప్రమాదాలు జరిగిన, రోడ్లపై మొక్కజొన్న, వరి ధాన్యాన్ని ఆరబోయడం మరవడం లేదు. గ్రామాలలో చిన్న చిన్న రోడ్లు సైతం ధాన్యం ఆరబోస్తూ, కరీంనగర్- జమ్మికుంట పట్టణాలను కలిపే ప్రధాన రహదారిపై సైతం ధాన్యాన్ని ఆరబోస్తూ, వల్బాపూర్ - నర్సింగాపూర్ గ్రామాల మధ్య రైతులు తమ ఇష్టారాజ్యంగా ప్రమాదాలకు హేతువులుగా మారుతున్న, ఇటీవలే పెను ప్రమాదాలు జరిగిన ఇంతవరకు చలించని ఆర్ అండ్ బి అధికారులు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా శ్రేయస్సు కోసం రోడ్డు భద్రతలలో భాగంగా లక్షల వ్యయంతో అద్భుతంగా నిర్మించిన రోడ్లను రైతులు యేచ్చేదగా వాడుకోవడం ఆశ్చర్యం కలుగుతుంది. ఇటీవలే రోడ్డు ఒక వైపు పూర్తిగా మొక్కజొన్న, వరి ధాన్యం ఆరబోతతో, ఒకే రోడ్డులో ఎదురు, ఎదురుగా వస్తున్న ఎడ్ల బండిని గమనించక, బైక్ ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందగా, ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన స్థలాన్ని పోలీసులు చేరుకొని, ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్న, ఇంతవరకు రోడ్లపై ధాన్యాన్ని ఆరబోస్తున్న రైతులపై చర్యలు తీసుకుపోవడం విస్మయానికి గురిచేస్తుంది. ప్రమాదాలకు కారణమైన రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వల్బాపూర్ - నర్సింగాపూర్ గ్రామాల మధ్య ఎన్నో ప్రమాదాలు జరిగి, కొందరు మృత్యువాత పడగా, మరికొందరు గాయాలతో బయటపడగా, ప్రమాదాలకు కారణం, నిర్లక్ష్యం ఆర్ అండ్ బి అధికారులదేనని వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర అసహనాన్ని వ్యక్తపరుస్తూ, నర్సింగాపూర్, వల్బాపూర్ గ్రామపంచాయతీలలో గ్రామ పాలకవర్గం గ్రామ సభ నిర్వహించి, పోలీసుల సహకారంతో రోడ్డు భద్రత, ప్రమాదాలపై అవగాహన కల్పించి, రోడ్లపై ఆరబోయొద్దని గ్రామ సభలో తీర్మానాలు చేసి, సురక్షితంగా గమ్యం చేరేందుకు సహకరించాలని, ప్రయాణికులు, వాహనదారులు వేడుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి, జిల్లా, డివిజన్, మండల అధికారులకు సూచనలు చేసి, ఆర్ అండ్ బి అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో రోడ్లపై ధాన్యం ఆరబోసిన,రైతులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అప్పుడే రైతుల్లో మార్పు మొదలవుతుందని, రాత్రి సమయంలో రోడ్డు పై వెళ్లాలంటే, వాహనదారులు, ప్రయాణికులు ప్రాణం గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించే వస్తుందని, మండలప్రజలు,ప్రయాణికులు,వాహనదారులు, పాదాచారులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. రోడ్లపై రైతులు ఇష్టరాజ్యాంగ మొక్కజొన్న, వరి ధాన్యం ఆరబోతపై ఆర్ అండ్ బి ఏ ఈ కళ్యాణ్ ను వివరణ కోరగా.. గతంలోనే గ్రామపంచాయతీ కార్యదర్శులతో రైతులకు నోటీసులు జారీ చేయడం జరిగిందని, పోలీసులు, ఆర్ అండ్ బి అధికారులు అధికారులు సంయుక్తంగా రైతులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించామని, రైతులలో మార్పు లేదని, ప్రతి పౌరుడు విధిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, రోడ్ల భద్రతలో బాధ్యతతో మెలగాలన్నారు.రోడ్లపై మొక్కజొన్న, వరి ధాన్యాలను ఆరబెట్టి, ప్రమాదాలకు కారణమై, కుటుంబ జీవితాలను విచ్ఛిన్నం చేయొద్దని కోరారు.ఇక నుండి రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టి ప్రయాణికులకు, వాహనదారులకు ప్రయాణంలో రోడ్లపై ఆటంకాలు కలిగిస్తే,రైతుల పై కేసులు నమోదు చేసి,చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

-ఆలయాలకు పోటెత్తిన భక్తులు అన్న ప్రసాద వితరణ లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

మిర్యాలగూడ ప్రతినిధి/మే 12(తెలంగాణ పత్రిక):-

శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి,మాధవి లు సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు వారికి



అందజేశారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గం లోని ప్రజలు ఆ స్వామి వారి దయవల్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, కౌన్సిలర్ అబ్బుల్లా, ఇతర నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కుమారుడు భగీరథ్ లొంగిపోవాలి

-జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి,మే12 , (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై నమోదైన పోక్సో కేసులో భగీరథ తక్షణమే పోలీసులకు లొంగిపోవాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు.ఽ ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బాలికపై లైంగిక దాడి ఆరోపణలతో బండి భగీరథపై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో పరారీలో ఉన్న ఆయన తక్షణమే లొంగిపోవాలని అన్నారు ఈ కేసులో పోలీసుల విచారణ ఆలస్యం కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే దర్యాప్తు వేగవంతం చేయాలని



డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారన్నారు రాజకీయ ఒత్తిళ్లు లేవనడానికి ప్రజా ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందనడానికి కేసు దర్యాప్తు కోసం రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి మహిళ ఐపీఎస్ పర్యవేక్షణలో కొనసాగాలని ఆదేశాలు జారీ చేయడమే నిదర్శనమన్నారు బండి భగీరథ్ గతంలో విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చేస్తూ దాడులకు పాల్పడ్డారన్నారు ఇకనైనా ఆయన తక్షణమే పోలీసుల ఎదుట లొంగిపోవాలన్నారు.

# గంధపు చెట్లపై ఆశతో భూ యజమాని హత్య

**-కవులు రైతుకు జీవిత ఖైదు**

కామారెడ్డి, మే 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

ఆస్తిపై ఆశతో కౌలు రైతు భూ యజమానిని దారుణంగా హత్య చేశాడు. ఈ కేసులో భిక్కనూరు పోలీసుల దర్యాప్తుతో నిందితుడికి న్యాయస్థానం జీవిత ఖైదు శిక్ష విధించింది. కాట్రియాల్ గ్రామానికి చెందిన కోరే సాయి జగదీష్ ముంబయిలో ఉంటున్నాడు. అన్న కూతురు పెళ్లి కోసం సొంతూరు వచ్చి తన 2 ఎకరాల భూమి అమ్మాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఆ భూమిని పదేళ్లుగా కౌలుకు తీసుకుని గంధపు చెట్లు పెంచుతున్న కుర్మ సాయిలు అడ్డుపడ్డాడు. భూమి అమ్మితే భవిష్యత్తులో వచ్చే లాభం పోతుందని భావించిన సాయిలు పథకం ప్రకారం జగదీష్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. 2022 నవంబర్ 13న మందు తాగుదామని నమ్మించి బైక్‌పై లక్ష్మాపూర్, భిక్కనూర్ తీసుకెళ్లాడు. మద్యం తాగిన తర్వాత రాత్రి ఎర్రగట్టు అటవీ ప్రాంతంలో మత్తులో ఉన్న జగదీష్ తలపై బండరాయితో కొట్టి చంపేశాడు. ఆధారాలు లేకుండా చేసేందుకు మృతదేహంపై దుస్తులు వేసి, మద్యం పోసి నిప్పంటించాడు. జగదీష్ అన్న కాసు యాదగిరి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన భిక్కనూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సరైన సాక్ష్యాలు సేకరించి నిందితుడు కుర్మ సాయిలును అరెస్ట్ చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. సాక్షులు, వాంగ్మూలం, ఆధారాలను పరిశీలించిన కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వరప్రసాద్ నిందితుడు కుర్మ సాయిలుకు జీవిత ఖైదుతో పాటు రూ. 15 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ.. వ్యక్తిగత గొడవలు, ఆస్తి తగాదాల కారణంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే జీవితాంతం జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుంది అని వివరించారు.

# అక్రమార్కుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలి

**-తహసిల్దార్ తీరుపై గోకారం సర్పంచి ఆగ్రహం**

మే 12తెలంగాణ పత్రిక చారకొండ:

నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలంలోని గోకారం గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతున్నా అధికారులు పట్టించుకోకపోగా, ఆక్రమణదారులకే వత్తాసు పలుకుతున్నారని గ్రామ సర్పంచ్ పరశురాములు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మంగళవారం మండలంలోని గోకారం గ్రామంలో వివాదాస్పద భూమిని తహసిల్దార్ ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కు సర్పంచికి వాగ్వివాదం జరిగింది. ప్రభుత్వ భూమిలో జమ్ముల నారయ్య, నాగేష్‌లు అక్రమంగా ఇళ్లు నిర్మించే ప్రయత్నం చేస్తే తహసిల్దార్ ఎలా వారికి అనుకూలంగా పంచనామ చేస్తారని ప్రశ్నించారు. గతంలో ఈ విషయంపై అప్పటి తహసిల్దార్ నాగమణికి ఫిర్యాదు చేయగా, సర్వేయర్‌తో సర్వే నిర్వహించి



అది ప్రభుత్వ భూమి అని నిర్ధారించి హద్దులు కూడా ఏర్పాటు చేశారు. గ్రామానికి మంజూరైన మహిళా సమాఖ్య భవనం, బీసీ భవనం అక్కడే నిర్మించాలని నిర్ణయించి ఇసుక కూడా పోయడం జరిగిందని అన్నారు. జమ్ముల నారయ్యకు 421 సర్వే నంబర్ లో అసైన్ మెంట్ పట్టా ఉందని అది సాగు చేస్తూ మళ్ళీ గ్రామంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో నారయ్య, నాగేష్‌లు మళ్ళీ ఇల్లు కట్టుకునే ప్రయత్నం చేస్తుంటే అడ్డుకోవాల్సిన అధికారులు వారికే వత్తాసు పలకడం తగదని అన్నారు. గతంలో జరిగిన సర్వే వివరాలను పరిశీలించకుండా ఆ భూమి నాగేష్, నారయ్యలకే చెందుతుందని పంచనామా చేసే ప్రయత్నం చేస్తే సర్పంచ్ పరశురాములు, గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామస్తులు అభ్యంతరం చేస్తున్నా బలవంతంగా పంచనామ ఎలా చేస్తారని ప్రశ్నించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి, నిబంధనలకు విరుద్ధంగా అక్రమార్కులకు లాభం చేకూర్చేలా అధికారులు వ్యవహరించడం తగదని ఆయన విమర్శించారు. గ్రామంలో ఎంతో మంది నిరుపేదలు ఉన్నారని, ఒకవేళ అది ప్రభుత్వ భూమి అయితే వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తక్షణమే పారదర్శకంగా సర్వే నిర్వహించాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని సర్పంచ్ హెచ్చరించారు.

# పద్మశాలి వంశవృక్షం పుస్తకము ఆవిష్కరణ

కామారెడ్డి, మే 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

శ్రీ షిరిడి సాయిబాబా మందిరము, శ్రీనివాస నగర్, బోడుప్పల్ లో డా. బొద్దుల రామచంద్రం రచించిన పద్మశాలి వంశవృక్షము పుస్తకము ఆవిష్కరణ ముఖ్య అతిథి ఆచార్య మసన చెన్నప్ప చేతుల మీదుగా జరిగింది. విశిష్ట అతిథులుగా వద్దేపల్లి నర్సింగరావు, దోర్నాల విజయ్ కుమార్, ప్రత్యేక అతిథులుగా మాజీ ఎంపీటీసీ , శ్రీనివాస నగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తోటకూర చందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చీరాల నరసింహ, జక్కా రాములు,పీర్జాదిగూడ మున్సిపల్ మాజీ కార్పొరేటర్ కౌడే పోచయ్య, బోడుప్పల్ పద్మశాలి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సాయిని అమృతం, పద్మశాలి



సంఘం అధ్యక్షుడు వెంకట స్వామి హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర ఐక్య కార్యాచరణ సమితి అధికార ప్రతినిధి పి.ఎల్. మధుసూదన్, బి.జె. పి. సీనియర్ నాయకుడు వి. మురళీధర్, పద్మశాలి సంఘం నేతలు బేతి మధు మోహన్, నామాని ఓంకార్, మిట్టపెల్లి సుధాకర్, కోమాకుల సమ్మయ్య, డా. లక్ష్మీ వీరమల్లు, ముత్యాల సత్యనారాయణ, యాగ్ని విష్ణు, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.వక్తలందరూ రచయిత డా.రామచంద్రం కృషిని కొనియాడి రామచంద్రం, ఆయన సతీమణి సుమీల లను ఘనంగా సత్కరించారు. నూట ఒక్క గోత్రాలతో కూడిన పద్మశాలి వంశము ప్రత్యేకత,మూలాలు,విశిష్టత ఇంటి పేర్లతో తెలుసుకోవడానికి అనువుగా ఈ పుస్తకంలో పేర్కొనడం జరిగినదని రచయిత డా.రామచంద్రం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, శ్రీనివాస్ నగర్ కాలనీ సభ్యులు, వివిధ కుల సంఘాలతో పాటు పార్టీల నాయకులు హాజరయ్యారు.

## ములుగులో హౌస్ లిస్టింగ్ పనులను పరిశీలించిన సెన్సస్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారాజు

తెలంగాణా పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి మే 12:

ములుగు మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న జనగణన హౌస్ లిస్టింగ్ మొదటి విడత పనులను హైదరాబాద్ సెన్సస్ ఆపరేషన్స్ జాయింట్ డైరెక్టర్ సుబ్బారాజు మంగళవారం పరిశీలించారు. మున్సిపాలిటీలోని సూపర్‌వైజర్ సర్కిల్‌లో సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు ఇంటి నంబర్లను ఎలా కేటాయిస్తున్నారో, పని సక్రమంగా జరుగుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రతి ఇంటి నంబర్ ఎదురుగా అని తప్పనిసరిగా రాయాలని, అపాయింట్మెంట్ ఆర్డర్లు వచ్చాయో లేదో, మ్యాపింగ్ ఎలా చేస్తున్నారో కూడా ఆయన ఆరా తీశారు. పనుల్లో వేగం పెంచాలని, తప్పులు లేకుండా చూడాలని మున్సిపాలిటీ ఛార్జ్ అధికారికి తగిన సూచనలు ఇచ్చారు. ఎన్యూమరేటర్లకు కేటాయించిన





హౌస్ లిస్టింగ్ బ్లాక్ పరిధిని స్పష్టంగా తెలియజేసేందుకు మున్సిపాలిటీ నుంచి మూడు రోజుల పాటు సిబ్బందిని వారి వెంట పంపించాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లు 13.05.2026 సాయంత్రం లోపు తమకు కేటాయించిన ప్రతి ఇంటికి ఇంటి నంబర్లు పూర్తి చేయాలని సూచించారు. జూన్ 9 వరకు ఈ పని కొనసాగుతుందని, అందరూ అదే స్ఫూర్తితో పని చేయాలని ఛార్జ్ అధికారులు, అడిషనల్ ఛార్జ్ అధికారులను కోరారు. రోజువారీ పనితీరుపై మానిటరింగ్ చేయాలని కూడా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెన్సస్ ఇంచార్జ్ వినయ్,ములుగు సీపీవో జిల్లా సెన్సస్ అధికారి ఎం. ప్రకాష్,మున్సిపాలిటీ చార్జ్ ఆఫీసర్ కమిషనర్ సంపత్, స్టాటిస్టికల్ ఆఫీసర్ బి.లాల్ నాయక్,ఫీల్డ్ ట్రైనర్లు, సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

# బండి భగీరథ ను రిమాండ్ కు పంపాలి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12, తెలంగాణ పత్రిక

బండి సంజయ్ కొడుకు బండి భగీరత్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి జువ్వాజి విమల అన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఐద్వా కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బండి సంజయ్ కొడుకు బండి భగీరథ్ హైదరాబాదులో మైనర్ బాలికపై అత్యాచారం చేశాడన్నారు. బాధితులు భగీరథ పై కేసు పెడితే ఫోక్సో కేసు నమోదు చేశారు కానీ రిమాండ్ కి పంపకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. రాజకీయ నాయకుల అండదండలతోటి కేసును తప్పుదోవ పట్టించడానికి నిందితుల మీదనే తిరిగి



మళ్లీ కేసు పెట్టి తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇలా తప్పుడు కేసు పెట్టడం సరైన వైఖరి కాదన్నారు. కేంద్ర సహాయ మంత్రి అండదండలు ఉన్నాయని ఆడవాళ్ళతోనే చెలగాటమాడడం బిజెపి ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. వెంటనే బండి భగీరథ ను రిమాండ్ కు పంపకుండా జాప్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ఆడవాళ్ళ పట్ల ఏమాత్రం గౌరవం ఉన్నా బండి భగీరత్ ను వెంటనే రిమాండ్ కు పంపాలన్నారు. అతన్ని శిక్షించాలనీ లేకపోతే ఐద్వా మహిళా సంఘం గా డి.ఎస్.పి ఆఫీసు ముందు ధర్నాకు పూనుకుంటామన్నారు. మహిళా చట్టాలు అమలు చేస్తున్న తరుణంలో మహిళలపై అఘాయిత్యాలు, హింసలు జరుగుతున్న వాటిని పెంచి పోషిస్తున్న నిందితులను శిక్షించకుండా జాప్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం, మహిళ ల కు సరైన గుణపాఠం చెబుతామన్నారు.

## తొలి సీఎం వారసుడిని కలిసిన కామారెడ్డి వాసి కోడిప్యాక సాయిరాం

కామారెడ్డి, మే 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, 'ఆంధ్రకేసరి' స్వర్గీయ టంగుటూరి ప్రకాశం పంతులు కుటుంబ వారసులు, ప్రముఖ సినీ గేయ రచయిత జ్యోతిష్య--వాస్తు పండితులు అయిన టంగుటూరి వెంకట రాందాసు గారిని కామారెడ్డి జిల్లాకు చెందిన కోడిప్యాక సాయిరాం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని రాందాసు నివాసంలో జరిగిన ఈ భేటీలో సాయిరాంను ఆయన ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిద్దరూ తెలుగు సాహిత్యం, సాంస్కృతిక అంశాలు మరియు ప్రస్తుత సామాజిక పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం సాయిరాంను రాందాసు నిండు మనసుతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కోడిప్యాక సాయిరాం మాట్లాడుతూ.."తెలుగు జాతి గర్వించదగ్గ మహనీయుడు ప్రకాశం పంతులు వారసులను కలవడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. రాందాసు చూపిన ఆదరణ,ఆత్మీయత మరువలేనివి. వారిలోని సరళత,సంస్కారం నేటి తరానికి ఆదర్శప్రాయం.

## మోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా ఎర్రం వేణుగోపాల్ గౌడ్ నియామకం

**-జిల్లా అధ్యక్షుడు లచ్చుల గారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 12



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మోకు దెబ్బ గౌడ సంఘం మండల అధ్యక్షుడుగా ఎర్రం వేణుగోపాల్ గౌడ్ ను మంగళవారం రోజున మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు లచ్చుల గారి శ్రీనివాస్ గౌడ్ నియమించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస గౌడ్ మాట్లాడుతూ ఈరోజు నుండి గంభీరావుపేట మండల మోకు దెబ్బ గౌడ అధ్యక్షుడు గా నియమితులయ్యారని సంఘం కట్టుబాట్లకు కట్టుబడి ఉండాలని తెలిపారు నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు ఎర్రం వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను మండలాధ్యక్షుడుగా నియమించిన జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలుపుతున్నానని తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు.

## ఘనంగా చంద్రగ్రహ పునః ప్రతిష్ట

**-హనుమాన్ జయంతి వేడుకలు**

**-ఆలయ అభివృద్ధికి వంగ రాజేశ్వర్ రెడ్డి విరాళం**



నంగునూరు, మే 12(తెలంగాణ పత్రిక):

నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని యువ పారిశ్రామిక వేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి మంగళవారం దర్శించుకుని ఆలయ అభివృద్ధికి విరాళం అందించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. ఆలయ అభివృద్ధి కోసం వంగ రాజేశ్వర్ రెడ్డి రూ. పదివేలు విరాళంగా అందించి తన భక్తి చాటుకున్నారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. హనుమాన్ స్వామి ఆశీస్సులతో ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అంతకు ముందు గ్రామ పురోహితుడు అదిరాల సాయినాథ శర్మ ఆధ్వర్యంలో ప్రముఖ వేద పండితులు జన మంచి సీతారామ శర్మ వైదిక నిర్వహణలో ఆలయ పూజారి శ్రీమంతుల కొండలచారి తదితరులు నవగ్రహాలలో చంద్రుని విగ్రహ పునః ప్రతిష్టించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక హోమాలు, పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధన్నపేట సర్పంచ్ సంగు పురెందర్, ఉప సర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి, కాచగోని నర్సింలు, అన్న రాజు, రాముల పేట తిరుమల రెడ్డి, చిలుకల పెద్ద తిరుపతిరెడ్డి, పులగూర్ల కనకారెడ్డి, పులగూర్ల రాజు, పులగూర్ల మాధవరెడ్డి, గజ్జెల యాదిరెడ్డి, గరిపల్లి యాదగిరి, గజ్జెల మధు, మల్కి మహిపాల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ ఆకస్మికతనికి



పాపన్నపేట, ప్రతినిధి మే 12:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన పాపన్నపేట లో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును ఏ ఎం ఓ సుదర్శనమూర్తి, మండల విద్యాధికారి ప్రతాపరెడ్డి తో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాలుగా ఇస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు, ఇందులో భాగంగా తబలా హార్మోని వాయిద్య కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని, విద్యార్థులను అలరించారు. అనంతరం పాపన్నపేటలో నిర్వహిస్తున్న పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు శిక్షణ తరగతులను సైతం వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు శ్రీరామ్ భవాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్, సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ భట్టు నాగరాజు, ట్రైనర్లు అశ్విని,నర్సింలు,దేవయ్య మైమూద్ తో పాటు వివిధ గ్రామాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి



మిర్యాలగూడ ప్రతినిధి//మే12:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ ఆర్డీవో మరియు మిర్యాలగూడ తహసీల్దార్లు ఈరోజు మంగళవారం ఉదయం గం. 5.00 ల నుండి మిర్యాలగూడ పట్టణం మరియు మండల పరిధిలోని అన్ని రైస్ మిల్లులను సందర్శించి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించి, అన్‌లోడింగ్ ప్రక్రియ వేగవంతం అయ్యేలా మిల్లు యాజమాన్యంతో మాట్లాడి చర్యలు తీసుకోవడం జరిగింది. రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒక్కరోజులో కనీసం దిగుమతి చేసుకోవాలని అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు.

## ఇందిరమ్మ కమిటీల రద్దు కోసం రవీందర్ రావును కలిసిన సర్పంచులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 12

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్లు మంగళవారం రోజున కొండూరు రవీందర్ రావుని కలిసి గ్రామాల్లో ఉన్న సమస్యలు, బిల్లుల జాప్యం వంటి అంశాలపై చర్చించారు ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో సర్పంచులకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు ఇందిరమ్మ కమిటీలను పూర్తిగా రద్దు చేసి, లబ్ధిదారుల ఎంపికలో సర్పంచులకు అధికారాలు ఇవ్వాలని కోరారు. గతంలో గ్రామాల్లో సర్పంచ్ లులేని సమయంలోనే ఈ కమిటీలు ఏర్పాటు చేశారని, ప్రస్తుతం సర్పంచ్లు ఉన్నందున వాటి అవసరం లేదని ఇట్టి సమస్యల పైన కలెక్టర్ పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని రవీందర్ రావుని సర్పంచ్ లు కోరారు.

## నేడు కేంద్ర క్యాబినెట్ భేటీ..కీలక ప్రకటన ఉంటుందా?

మే 12(తెలంగాణ పత్రిక)

కేంద్ర క్యాబినెట్ నేడు ఉదయం 11 గంటలకు భేటీ కానుంది.పెట్రోల్,డీజిల్ వాడకాన్ని తగ్గించాలని,డబ్ల్యూహెచ్ఎఫ్ కు ప్రాధాన్యం ఇవ్వాలన్న ప్రధాని మోదీ పిలుపు నేపథ్యంలో ఈ భేటీపై దేశ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.అటు ఇంధన రవాణాలో అంతరాయం లేకుండా చూడాలని ఇవాళ మంత్రుల బృందం అధికారులతో చర్చించింది.పీఎం పొదుపు సూచనల అమలుకూ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.మరోవైపు పెట్రోల్ ధర పెంపు ఉంటుందన్న వార్తల నేపథ్యంలో నేడు ఏదైనా కీలక ప్రకటన ఉంటుందేమోనని దేశం మొత్తం ఎదురు చూస్తుంది.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు







-భక్తిశ్రద్ధలతో ముగిసిన మాల విరమణ..
- కాషాయవనంగా మారిన ఇల్లందకుంట దేవస్థానం..

ఇల్లందకుంట /వీణవంక ప్రతినిధి, మే 12 ( తెలంగాణ పత్రిక).

అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంట లో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. సోమవారం రాత్రి హనుమాన్ భక్తులు హనుమాన్ జయంతిని పురస్కరించుకొని, హనుమాన్ స్వాములు మాలవిరమణకు రావడంతో శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం ఒక్కసారిగా కాషాయవనంగా మారింది. సోమవారం రాత్రి 12 గంటల నుండి మంగళవారం మధ్యాహ్నం వరకు హనుమాన్ మాల దీక్ష విరమణ కార్యక్రమం వేద బ్రాహ్మణుల, గోత్రనామాలతో, హనుమత్ మంత్రాన్ని ఉచ్చరిస్తూ, శ్రీరామ నామాన్ని జపిస్తూ, ఇరుముడితో సీతారామచంద్రస్వామిని టెంకాయ కొట్టి, మొక్కులు చెల్లించుకుని, బ్రాహ్మణ సన్నిధానంలో హనుమాన్ స్వాములు మాల దీక్ష విరమణను చేశారు. అనంతరం స్వాములు మాట్లాడుతూ.. హనుమాన్ మాల ధారణ 41,21,11 రోజులు ధరించడం జరుగుతుందని, నిత్యం శ్రీరామా జపంతో, హనుమాన్ ఆరాధనతో, భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, తీర్థయాత్రలు చేసి, కాషాయ వస్త్రధారణతో, కఠిన నియమాలతో, దైవ సన్నిధిలో నిత్య పూజలో హనుమాన్ ఆరాధించడంతో,హనుమాన్ ఆశీస్సులతో మనసులో కోరికలు నెరవేరుతాయి అన్నారు. ఆలయ అధికారులు హనుమాన్ స్వాముల సౌకర్యార్థం నీటి వసతిని, పుష్కరిణి,విద్యుత్ లైట్లు, మాలా విరమణ కై దర్శనం ఏర్పాట్లు, ప్రసాదాల ఏర్పాటు, స్వామివారికి తలనీలాల సమర్పణ, మరుగుదొడ్లు, పార్కింగ్ ఏర్పాట్లను పెద్ద ఎత్తున చేపట్టారు. హనుమాన్ స్వాములకు దాతలు ఆలయ సన్నిధానంలో అన్నప్రసాదాలను అందజేశారు. ఇల్లందకుంట దేవస్థానంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి,ఆలయ కమిటీ సభ్యులకు, ఆలయ అధికారులకు, సిబ్బందికి హనుమాన్ స్వాములు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కామారెడ్డిలో మరోబస్టాండ్ ఏర్పాటు చేయాలనీ రవాణా శాఖ మంత్రి కి వినతి

కామారెడ్డి ,మే 12,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో హైవే ఒ ఎక్స్ ప్రెస్ ప్రత్యేక బస్టాండ్ ఏర్పాటు చేయాలని తెలంగాణ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్కువినతిపత్రం అందజేశారు.మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్ ఏర్పాటు విషయంలో రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా టిఎస్ఆర్టీసీ ఎండి, కామారెడ్డి జిల్లా కలెక్టర్ బస్టాండ్ ఏర్పాటు సాధ్యసాధ్యాలు, స్థలం కేటాయించాలని మంత్రి ఆదేశించారు. కామారెడ్డి జిల్లా కేంద్రం ఉత్తర తెలంగాణలో ప్రముఖ పట్టణంగా విస్తరిస్తుందని పలు విషయాలు మంత్రి పొన్నం దృష్టికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తీసుకొచ్చారు. ప్రస్తుతం కామారెడ్డి పట్టణం లక్ష జనాభాకు పైగా ఉందని, ప్రస్తుతం పట్టణం నలువైపులా విస్తరిస్తుందని



పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కొత్త బస్టాండ్ విస్తీర్ణం తక్కువగా ఉండటం వల్ల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మరోవైపు 44వ జాతీయ రహదారి విస్తరణ జరగడంతో ఆర్మూర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్, నాగ్ పూర్, కోరుట్ల, మెట్ పల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు కామారెడ్డి పట్టణంలోకి రావడం లేదు. నాన్ స్టాఫ్ బస్సుల కారణంగా కామారెడ్డికి రాకపోకలు సాగించే ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి 44వ జాతీయ రహదారి పక్కన ప్రభుత్వ పరంగా, ఆర్టీసీకి అనుకూలంగా భూమి ఉన్నందున అ స్థలంను కేటాయించి నాన్ స్టాఫ్ బస్టాండ్ కానీ హైవే బస్టాండ్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోగలరని కోరుచున్నాము. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో కీలకమైన కామారెడ్డి నుంచి రాకపోకలు కొనసాగించేలా హైవే బస్టాండ్ ఏర్పాటు చేయాలనీ కోరుచున్నాము. దీని కారణంగా ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాలకు రాకపోకలు సాఫీగా జరిగే అవకాశం ఉంటుందని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మంత్రికి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. మంత్రిని కలిసిన వారిలో అడ్లూర్ కౌన్సిల తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోళ్ల వేగవంతంపై ప్రత్యేక దృష్టి

-అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలతో సమస్యల పరిష్కారం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, ప్యాక్స్, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించడానికి, రైతులకు క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తలెత్తకుండా చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు, జిల్లాలోని మండలాల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఇతర సిబ్బంది తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులకు సూచనలు



చేస్తూ, కొనుగోళ్ళ ప్రక్రియ వేగవంతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. రైతుల నుండి తూకం వేసి సేకరించిన ధాన్యం మిల్లులకు తరలించేందుకు వాహనాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేస్తున్నారు. జిల్లాలోని తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి షర్ఫుద్దీన్, వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి,



నూకలమర్రి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి లక్ష్మీరాజం మంగళవారం తనిఖీ చేశారు. అలాగే మిగతా మండలాల ప్రత్యేక అధికారులు, మండలాల తహసీల్దార్లు క్షేత్ర స్థాయిలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారు.

# తుది దశలో ఉన్న భవనాలు, పనులు వేగంగా పూర్తి చేయాలి

-పూర్తి అయిన పనులను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి
-విద్యాశాఖ వారోత్సవాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలి
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12, తెలంగాణ పత్రిక

టీజీఈడబ్ల్యూఐడీసీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో చేపట్టి తుది దశలో ఉన్న భవనాలు, పనులను వేగంగా పూర్తి చేయాలని ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు (ఏఏపీసీ), నాబార్డ్, ఎన్ఆర్ఈజీఎస్, సమగ్ర శిక్ష కింద జిల్లాలోని వివిధ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ ల్యాబ్ భవనాలు, అలాగే అదనపు తరగతి గదులు, ఇంకుడు గుంతలు, మేజర్, మైనర్ మరమ్మత్తు పనులు అంగన్వాడి కేంద్రాలు, టాయిలెట్ల నిర్మాణాలపై టీజీఈ డబ్ల్యూఐడీసీ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, జిల్లా విద్యాధికారి, ఆయా శాఖల ఏఈలతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా మండలాల వారీగా చేపట్టిన పనులు, పురోగతిపై ఆయా మండల విద్యాధికారులు, ఏఈలతో సుదీర్ఘ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కింద విద్యాశాఖ వారోత్సవాలను షెడ్యూల్ ప్రకారం ఘనంగా నిర్వహించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు ఆయా కార్యక్రమాల్లో జిల్లా విద్యాధికారి, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.టీజీఈడబ్ల్యూఐడీసీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టి పూర్తయిన అదనపు తరగతి భవనాలు, ఇంకుడు గుంతలు, మేజర్ మైనర్ పనులు జిల్లాలో 21 పూర్తి అయ్యాయని, వాటిని ఈ విద్యా శాఖ వారోత్సవాల్లో పండుగ వాతావరణంలో ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే నూతన భవనాలు, పనులకు శంకుస్థాపన చేయాలని సూచించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలు, టాయిలెట్లు నిర్మాణాలు త్వరితగతిన పూర్తి



చేయాలని, అన్ని సౌకర్యాలు పూర్తి చేసి ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యాశాఖ, ఇంజనీరింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా పనులు తనిఖీ చేయాలని సూచించారు. ఆయా శాఖల ఆద్వర్యంలో చేపట్టిన పనులను ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేసి.. రానున్న విద్యా సంవత్సరం నుంచి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.సమీక్షలో పంచాయతీ రాజ్ ఎస్ఈ గిరీష్ బాబు, టీజీఈ డబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీఓ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# భక్తఆంజనేయ దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు

**-శ్రీరాం, ఆంజనేయుని నామస్మరణతో మార్మోగిన ఆలయం**

**-కమలాపురం లో ఘనంగా ఇరుముడి కార్యక్రమం**

మంగపేట,మే 12(తెలంగాణ పత్రిక)

మండలం కమలాపురం గ్రామంలో శ్రీ భక్తఆంజనేయ దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలను కమలాపురం గ్రామానికి చెందిన కటికనేని ప్రఫుల్ రావు ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం, సింధూర లేపనం,హనుమత్ హోమం పూర్ణహుతి ఘనంగానిర్వహిచారు. అనంతరం ఆంజనేయస్వామి దీక్ష పరుల ఇరుముడి ధారణ



కార్యక్రమం శ్రీ భక్తంజనేయ అర్చకులు ఈశ్వర్ చందుశర్మ 41 రోజు, 21, 11 రోజుల పాటు కఠోర దీక్షలను చేపట్టిన వారికి అంజన్నస్వామి మాలధారులకు మంత్రోచ్చారణలతో ఇరుముడి కార్యక్రమాన్ని చేపట్టగా కుటుంబ సభ్యులు ఇరుముడి బియ్యం, కట్నాలు సమర్పించారు. స్వాములు ఆలయం చూట్టు ప్రదీక్షణలు చేసి భద్రాచలం సీతారాముల దర్శనానికి బయలుదేరారు. అనంతరం కటికనేని ప్రఫుల్ స్వామి నిర్వహించిన మహాఅన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ అన్నప్రసాద వితరణ లో సుమారు ఎనిమిది వందల మంది భక్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో గురుస్వాములు లింగంపల్లి శ్రీనివాస్ రావు, యాస నాగేందర్ రెడ్డి, కటికనేని ప్రఫుల్ రావు, శ్రీ రాం అశోక్, లక్ష్మణ్, చందు,తాలూకా సంపత్ తోపాటు 50 మంది స్వాములు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష పేపర్ లీక్ చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**-బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ డిమాండ్**

మిర్యాలగూడ ప్రతినిధి//మే 12:(తెలంగాణ పత్రిక):-

డాక్టర్ కావాలనే ఆశతో మే 3న లక్షలాది మంది విద్యార్థులు నీట్ పరీక్షలు రాశారని ఇప్పుడు ఆ పేపర్ లీక్ వల్ల పరీక్షలు రద్దు చేస్తున్నామని జాతీయ పరీక్ష సంస్థ ప్రకటించడంతో లక్షలాది మంది విద్యార్థుల బాధ వర్ణనాతీతం అని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. రాజస్థాన్ లో జరిగిన పేపర్ లీకేజీ నిర్వహకులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ అమరవీరుల స్తూపం ఫ్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ



సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ అత్యంత కట్టుదిట్టమైన పహారాలో ఉండాల్సిన పత్రాలు ఈ విధంగా సంతలో కూరగాయలు దొరికినట్లు పేపర్లు చేతులు మారడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.ఎన్నో ఆశలతో వేలకు వేల రూపాయలు ఖర్చుపెట్టి హాస్టల్లో ఉంటూ కోచింగ్ లు తీసుకొని రాత్రింబవళ్లు కష్టపడి చదివిన విద్యార్థుల శ్రమ వృధా అయినట్టేనని అన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారాన్ని సిబిఐ చేత ఎంక్వయిరీ చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ కుమ్మరిసంఘం మిర్యాలగూడ నియోజకవర్గం అధ్యక్షులు మల్లికంటి వెంకటయ్య, రాంబాబు, లవన్ కుమార్, సతీషు వెంకటేష్ నవీన్ సందీప్ ప్రదీప్ గౌతమ్ శిల్ప అశ్విని స్వాతి లావణ్య, సునీత, సరస్వతి, కుమారి మౌనిక, వెన్నెల, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం అంచున కూరగాయల విక్రయాలు

**-పట్టించుకోని అధికారులు**

కామారెడ్డి ,మే 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో రోజువారీగా కూరగాయల విక్రయాలు జరుగుతుంటాయి. అయితే వసతుల లేమి కారణంగా విక్రయదారులు రోడ్డుపైనే కూరగాయలు అమ్ముతున్నారు. దీంతో అటు కొనుగోలుదార్లకు, విక్రయదారులకు ప్రమాదం పొంచి ఉంది. పట్టణంలో కూరగాయల విక్రయదారులు ఏళ్ల తరబడిగా సరైన విక్రయస్థలం కోసం ఎదురుచూస్తున్నారు. రూ.50 లక్షలు వెచ్చించి నిర్మించిన రైతుబజార్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. రూ.7 కోట్లతో మొదలు పెట్టిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ సముదాయం పిల్లర్ల స్థాయిలోనే ఆగిపోయింది. దీనిని పూర్తిస్థాయిలో నిర్మించి రైతులకు అందుబాటులోకి తేవాలన్న



ఆలోచన అధికారులకు, ప్రజాప్రతినిధులకు లేకుండా పోయిందన్న విమర్శలున్నాయి. కామారెడ్డి పట్టణంలో వివిధ గ్రామాల నుంచి వచ్చే కూరగాయల రైతులు సరైన స్థలం లేక రోడ్లపై కూరగాయలు విక్రయిస్తున్నారు. వారం సంత మినహా ప్రతిరోజు ప్రమాదకరంగా రోడ్లపైనే కూరగాయల విక్రయాలు జరుగుతున్నాయి. పట్టణంలోని కొత్త బస్టాండ్ ప్రాంతంలోని సీఎస్ఐ మైదానం ఎదురుగా పాత జాతీయ రహదారి పక్కనే కూరగాయల విక్రయాలు జరుగుతున్నాయి. గతంలో సీఎస్ఐ గ్రౌండ్లో విక్రయాలు జరిగేవి. గ్రౌండులో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తుండటంతో రైతులకు ఇబ్బందిగా మారుతోంది. ప్రధాన రహదారికి ఆనుకుని విక్రయాలు చేపడుతుండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఉదయం నుంచి రాత్రి వరకు ఏదైనా వాహనం అదుపుతప్పితే నేరుగా కొనుగోలు, విక్రయదారులపైకి వెళ్లే అవకాశాలున్నాయి. అదే జరిగితే ప్రాణనష్టం పొంచి ఉంది. ఈ విషయాన్ని అధికారులు గుర్తించకపోవడం గమనార్హం. ప్రతిరోజు ఈ దారిన తిరిగే అధికారులు నిత్యం చూస్తున్నా రైతులకు ఏదైనా స్థలం కేటాయించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రైల్ రోకో కేసులో కల్వకుంట్ల కవితకు సమన్లు

**-రేపు సికింద్రాబాద్ రైల్వే కోర్టుకు హాజరు కావాలని ఆదేశం**

**-కవితతో పాటు మరో 12 మంది టీఆర్ఎస్ నాయకులపైనా కేసులు**

కామారెడ్డి, మే 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో రైల్ రోకో చేసిన తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవితపై రైల్వే చట్టం కింద కేసులు నమోదు చేశారు. రైల్ రోకో కేసులో కోర్టుకు హాజరు కావాలని సమన్లు జారీ చేశారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు సికింద్రాబాద్ లోని సెకండ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులో హాజరుకావాలని సమన్లలో పేర్కొన్నారు. 2025 నవంబర్ 28న కామారెడ్డి జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రైల్



రోకో చేపట్టారు.. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించి పంపిన బీసీ బిల్లులకు వెంటనే ఆమోదం తెలుపాలని డిమాండ్ చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమిస్తామని తేల్చిచెప్పారు.కల్వకుంట్ల కవితతో పాటు రైల్ రోకో చేస్తున్న టీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. కల్వకుంట్ల కవితతో పాటు టీఆర్ఎస్ నాయకులు చేపట్టిన రైల్ రోకో కారణంగా సిర్నపల్లి -- ఇందల్వాయి రైల్వే స్టేషన్ల మధ్య నిజామాబాద్ నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న దేవగిరి ఎక్స్ ప్రెస్ ను నిలిపివేశారు. అలాగే హైదరాబాద్ నుంచి నిజామాబాద్ రూట్ లో ప్రయాణిస్తున్న మరో గూడ్స్ రైలును నిలిపివేశారు. రైల్ రోకో చేపట్టిన కల్వకుంట్ల కవితతో పాటు మరో 12 మంది నాయకులపై కామారెడ్డి రైల్వే ఏఎస్ఐ రవీంద్ర బాబు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా కవితతో పాటు 12 మంది టీఆర్ఎస్ నాయకులపై సెక్షన్147ఽ74, (ఏ)రైల్వే యాక్ట్ కింద కేసులు నమోదు చేశారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలని సికింద్రాబాద్ రైల్వేస్ సెకండ్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాసెస్ కోర్టు జారీ చేసిన సమన్లలో పేర్కొన్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలే ప్రతిభా పురస్కారం అందుకున్న అమూల్యా రెడ్డి

**-పదవ తరగతి పరీక్షల్లో జిల్లా టాపర్ గా నిలిచినందుకు ఎంపిక**

**-అమూల్యా రెడ్డి తో పాటు తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయునికి సన్మానం**

నంగునూరు మే 12(తెలంగాణ పత్రిక):

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి బొమ్మిడి అమూల్యా రెడ్డి మహాత్మా జ్యోతిబా పూలే పురస్కారం అందుకున్నారు. నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన బొమ్మిడి లలిత, మాధవరెడ్డి దంపతుల కూతురు పెద్ద కుమార్తె బొమ్మిడి అమూల్యారెడ్డి నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్.ఎస్.సి. చదివింది. గత మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15 వ తేదీ వరకు జరిగిన ఎస్సెస్సీ 2026 పబ్లిక్ పరీక్షలు రాసింది. ఏప్రిల్ 30వ తేదీన ప్రకటించిన ఫలితాల్లో 600 మార్కులకు



587 మార్కులు సాధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థుల్లో జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు పొందింది. జిల్లా టాపర్గా నిలిచి ప్రతిభ కనబరిచిన అమూల్యా రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిబా పూలే ప్రతిభ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా టాపర్ బొమ్మిడి అమూల్యా రెడ్డికి నాగర్ కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లు రవి చేతుల మీదుగా "మహాత్మా జ్యోతిబా పూలే ప్రతిభ పురస్కారం" అవార్డు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమూల్యారెడ్డితో పాటు, ఆమె తల్లిదండ్రులు బొమ్మిడి లలిత, మాధవరెడ్డి, నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణలను నాగర్ కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లు రవి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభకు ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అమూల్యారెడ్డికి అవార్డు లభించడంతో పాఠశాలకు, మండలానికి మంచి గుర్తింపు లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# అక్రమ రవాణా నిర్మూలనకు జిల్లాలో కట్టుదిట్టమైన నిఘా

**-చెక్‌పోస్టుల వద్ద 24 గంటలు వాహనాల తనిఖీలు**

**-టేకుమట్ల అంతర్‌జిల్లా చెక్‌పోస్టును సందర్శించిన ఎస్పీ నరసింహా**



మే 12(తెలంగాణ పత్రిక)

పశువుల అక్రమ రవాణా, ఇసుక,వరి ధాన్యం,పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపును అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ తెలిపారు.ముఖ్య ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని వెల్లడించారు.మంగళవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ రహదారి-65పై టేకుమట్ల వద్ద ఏర్పాటు చేసిన అంతర్‌జిల్లా చెక్‌పోస్టును ఎస్పీ సందర్శించారు.ఈ సందర్భంగా వాహనాల తనిఖీ ప్రక్రియను పరిశీలించడంతో పాటు చెక్‌పోస్ట్ రికార్డులను తనిఖీ చేశారు.ప్రతి వాహనాన్ని పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని,అయితే సాధారణ ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని సిబ్బందికి సూచించారు.విధుల నిర్వహణలో చెక్‌పోస్ట్ సిబ్బంది స్వీయ రక్షణ చర్యలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా ముఖ్యమైన ప్రాంతాల్లో అంతర్రాష్ట్ర, అంతర్‌జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ చెక్‌పోస్టుల ద్వారా అక్రమ రవాణా,అసాంఘిక కార్యకలాపాలు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పూర్తిస్థాయి నిఘా కొనసాగుతోందన్నారు. వరి ధాన్యం,పీడీఎస్ బియ్యం, ఇసుక,పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి రాత్రింబవళ్లు తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు సంతల్లో కొనుగోలు చేసిన పశువులను రవాణా చేసే సమయంలో సంబంధిత సంత అధికారులు, పశువైద్యుల అనుమతి పత్రాలు వెంట తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్,ఎస్సై బాలు నాయక్,చెక్‌పోస్ట్ సిబ్బంది,జాతీయ రహదారి సిబ్బంది పాల్గొన్నారు.

# పాఠశాలల పునర్వైభవానికి దాతలు ముందుకు రావాలి

**-ప్రభుత్వ బడులను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

మే 12(తెలంగాణ పత్రిక)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాలల దత్తత కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు,దాతలు భారీగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. మంగళవారం సూర్యాపేట మండలం పిల్లలమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనోబుల్ ఫౌండేషన్ సహకారంతో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆర్థిక సహాయంతో చేపట్టిన మరమ్మతులు, సుందరీకరణ పనులు, స్టీమ్ ల్యాబ్ (సైన్స్, టెక్నాలజీ,ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్,ఆర్ట్స్) ఏర్పాటు,విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు,తాగునీటి సదుపాయాలు, మరుగుదొడ్లు,క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమన్నారు.పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేసే ప్రతి రూపాయికి పూర్తి పారదర్శకత ఉంటుందని, దాతలు స్వయంగా అభివృద్ధి పనులను పర్యవేక్షించవచ్చని స్పష్టం చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం బోధనతో పాటు మెరుగైన వసతులు కల్పిస్తున్నామని,ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తాము చదువుకున్న పాఠశాలలను మరవకుండా,పూర్వ విద్యార్థులు తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు."మన ఊరి బడిని మనమే బాగు చేసుకుందాం" అనే భావన ప్రతి ఒక్కరిలో ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో డీఈవో అశోక్,ఎంఈవో శ్రీనివాస్ గౌడ్,హెడ్‌మాస్టర్ జనార్ధన్,తహసీల్దార్ కృష్ణయ్య,జీఐసీ ప్రతినిధులు శ్వేత,శుభద, ఎనోబుల్ ఫౌండేషన్ ప్రతినిధులు శారద, జయరాజ్ మెహతా, శ్రావణ్ జైస్వాల్,వార్డు కౌన్సిలర్ నాగరాజు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సోమమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ భర్త

-సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో ఘటన



మే 12(తెలంగాణ పత్రిక)

జిల్లాలోని కొమురవెల్లి మండల కేంద్రం పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ భర్త రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఏసీబీ అధికారుల వెల్లడించిన కథనం ప్రకారం..కొమురవెల్లి గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడి ప్లాట్‌లో గ్రామ పంచాయతీ వారు డ్రైనేజీ పైప్‌లైన్ వేశారు.ఆ పైప్‌లైన్‌ను అక్కడ నుంచి తొలగించాలని ఫిర్యాదుదారుడు గ్రామ పంచాయితీ పాలక వర్గానికి ఫిర్యాదు చేశారు.గ్రామ పంచాయితీ వారు యజమాని అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలంలో పైప్ లైన్ వేయడమే కాకుండా,దానిని తొలగించే అధికారిక పని కోసం పంచాయతీ కార్యదర్శి గడ్డం రాజు గౌడ్,స్థలం యజమానిని రూ.10 వేల లంచం డిమాండ్ చేశారు.దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించడంతో పక్కా ప్రణాళికతో ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. సర్పంచ్ భర్త ద్వారా నగదు స్వీకరణ సోమవారం సాయంత్రం 4.40 గంటల సమయంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలోనే స్థల యజమాని నుండి రూ.10 వేలు లంచం డబ్బులు తీసుకుంటుండగా అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ పట్టుకున్నారు.పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు సర్పంచ్ గొల్లపల్లి పద్మ భర్త గొల్లపల్లి అంజనేయులు ఆ పది వేల రూపాయలను స్వీకరించిన్నట్లు అంగీకరించారు.ఏసీబీ అధికారులు సెక్రటరీని,సర్పంచ్ భర్తను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు.

# రైస్ మిల్లర్లు దాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి.రాములు



మే 12(తెలంగాణ పత్రిక)

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)వి.రాములు అన్నారు.మంగళవారం జైపూర్ మండలం ఇందారంలోని జయలక్ష్మి రైస్ మిల్లు,మందమర్రి మండలం అందుగులపేటలోని వెంకటేశ్వర రైస్ మిల్లులను సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని,అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు.ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని,రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ,తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో మహిళా సంఘాల లోన్లలో అక్రమాలు..?

-ఆర్పీల కమిషన్ దందాపై విచారణ చేపట్టాలని డిమాండ్?
-మళ్లీ లోన్ ఇప్పిస్తదో ఇప్పియదో అని అయోమయంలో గ్రూప్ సభ్యులు
-భయపడుతున్న మహిళా మండల్ గ్రూప్ సభ్యులు
-దీని మీద ఖచ్చితంగా యాక్షన్ తీసుకోవాలంటున్న మహిళా మండల్ గ్రూప్ సభ్యులు
-దండం పెడతానన్నా విడిచిపెట్టని ఆర్పీలు 2000 ఇవ్వాల్సిందే

తెలంగాణ పత్రిక 12/మే జగిత్యాల జిల్లా ప్రతినిధి కాముని శ్రీనివాస్



జగిత్యాల జిల్లాలో మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న లోన్ల వ్యవహారంలో తీవ్ర అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెలుగులోకి వస్తున్నాయి. జిల్లాలో పనిచేస్తున్న మొత్తం 74 మంది ఆర్‌పీలు (రిసోర్స్ పర్సన్స్) మహిళా సంఘాలకు లోన్లు ఇప్పించే పేరుతో భారీగా కమిషన్లు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మహిళా సంఘాలకు సంబంధించిన రికార్డులు, లోన్ వివరాలు, ఖాతాల సమాచారం సభ్యులకు చూపించకుండా గోప్యంగా ఉంచుతున్నారని బాధిత మహిళలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గ్రూప్‌లోని సాధారణ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, కింది స్థాయి లీడర్లను కూడా పక్కన పెట్టి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఆర్‌పీల దగ్గర ఉన్న రిజిస్టర్లు, బ్యాంక్ వివరాలు, లోన్ మంజూరు పత్రాలు సభ్యులు అడిగినా చూపించడం లేదని సమాచారం. "మేమే చూసుకుంటాం... మీకు తెలుసుకోవాల్సిన అవసరం లేదు" అంటూ మహిళలను భయపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. దీంతో మహిళా సంఘాలు ప్రజాస్వామ్య పద్ధతిలో కాకుండా కొందరి వ్యక్తిగత ఆధీనంలో నడుస్తున్నాయా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంకా కొన్ని సంఘాల్లో లీడర్లు కూడా ఆర్‌పీలు చెప్పిందే తుది నిర్ణయంగా భావిస్తూ సభ్యుల అభిప్రాయాలను పట్టించుకోవడం లేదని తెలుస్తోంది. ఎదురు మాట్లాడితే లోన్లు ఆపేస్తామంటూ బెదిరింపులు చేస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దీంతో మహిళలు భయాందోళనలకు గురవుతూ నోరు మెదపలేని పరిస్థితి నెలకొన్నదని సమాచారం. ప్రత్యేకంగా టీఆర్ నగర్ ప్రాంతంలో ఎక్కువగా చదువుకోని, అమాయక మహిళలు ఉన్నారని స్థానికులు చెబుతున్నారు. ఆర్‌పీలు ఏం చెబితే అదే నిజమని నమ్మే పరిస్థితిని కొందరు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లీడర్లకు కూడా నేను చెప్పినట్టు చెప్పమని చెబుతున్నారు. బ్యాంక్ లావాదేవీలు, లోన్ ప్రక్రియలు, ఖాతాల నిర్వహణపై పూర్తి అవగాహన లేకపోవడంతో మహిళలు మోసపోతున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గ్రూప్ సభ్యులకు అసలు ఎంత లోన్ మంజూరైంది..? ఎంత మొత్తం జమైంది..? ఎంత కట్ చేస్తున్నారు..? అనే వివరాలు స్పష్టంగా తెలియకుండా వ్యవహారాలు నడుస్తున్నాయని సమాచారం. సమావేశాలు నిర్వహించినా పూర్తి వివరాలు వెల్లడించకుండా సంతకాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. లోన్ల పేరుతో పేద మహిళలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని మహిళా సంఘాల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. కమిషన్ల వసూళ్ల వెనుక ఉన్న అసలు బాధ్యులు ఎవరు..? ఎవరికి ఎంత వాటా వెళ్తోంది..? అధికారుల పర్యవేక్షణ ఎందుకు లేదు..? అనే అంశాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కామారెడ్డి లో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

-మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్

కామారెడ్డి, మే 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)



కేంద్ర మంత్రి బండి సంజయ్ తీరుపై కాంగ్రెస్ శ్రేణులు భగ్గుమన్నాయి. కామారెడ్డి పట్టణంలోని ఇందిరా చౌక్ వద్ద సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పోలీసులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. ఆ తోపులాటల మధ్యే కాంగ్రెస్ శ్రేణులు దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేనీ సందీప్ మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ తన పదవిని అడ్డుపెట్టుకుని కేసులను ప్రభావితం చేస్తున్నారని ఆరోపించారు. బండి భగీరథ్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న అధికారాన్ని ఉపయోగించి పోలీసులపై ఒత్తిడి తెచ్చి కేసును పక్కదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. హనీట్రాప్ కేసుల పేరుతో అసలు అంశాన్ని మళ్లించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో అందరికీ ఒకే న్యాయం ఉండాలి కానీ బీజేపీ పాలనలో అధికారంలో ఉన్నవారికి ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయం జరుగుతోందని విమర్శించారు. బండి సంజయ్ మంత్రి పదవిలో ఉన్నంత వరకు నిష్పక్షపాత దర్యాప్తు జరగదని, వెంటనే ఆయనను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# గీతా పఠనంలో స్వర్ణ పతకం గెలుచుకున్న సిరిసిల్ల మహిళ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, మే 12, తెలంగాణ పత్రిక



సిరిసిల్ల కు చెందిన దొంతుల స్రవంతి భగవద్గీత పఠనంలో విశేష ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించింది. భగవద్గీతలోని మొత్తం 18 అధ్యాయాల 700 శ్లోకాలను కంఠస్థం చేసి ఈ అరుదైన ఘనతను సొంతం చేసుకుంది.శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ ఆధ్వర్యంలో మైసూరు లో నిర్వహించిన పోటీల్లో సంపూర్ణ భగవద్గీత (18 అధ్యాయాలు, 700 శ్లోకాలు) కంఠస్థం చేసిన వారికి స్వర్ణ పతకాలు ప్రదానం చేస్తారు. ఈ పోటీలో పాల్గొన్న దొంతుల స్రవంతి అన్ని శ్లోకాలను స్పష్టంగా పఠించి బంగారు పతకాన్ని గెలుచుకుంది.భగవద్గీత పఠనంలో ఇంతటి విజయాన్ని సాధించడం గొప్ప ఆధ్యాత్మిక, మేధోపరమైన సాధనగా భావిస్తున్నారు. సిరిసిల్లకు చెందిన మహిళ ఈ అరుదైన ఘనత సాధించడం పట్ల స్థానికులు, ఆధ్యాత్మిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

# తెలుగు విశ్వవిద్యాలయంలో డిగ్రీ, డిప్లొమా యోగా కోర్సులు

-ఒప్పందం కుదుర్చుకున్న భారత్ స్వాభిమాన్ ట్రస్ట్
-విద్య, కార్పొరేట్ సంస్థల్లో యోగ టీచర్లకు డిమాండ్
-భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ సంఘటన కార్యదర్శి నందనం కృపాకర్

హైదరాబాద్, మే 12



యోగాలో డిగ్రీ, డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సులను అందిస్తున్నట్లు భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ సంఘటన కార్యదర్శి నందనం కృపాకర్ తెలిపారు. ఈ మేరకు సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని చెప్పారు. పతంజలి యోగ సమితి భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ తెలంగాణ గత రెండు దశాబ్దాలుగా రాష్ట్రమంతా.. నిత్యం యోగా తరగతులు నిర్వహిస్తూ వేలాదిమందికి ఉచితంగా శిక్షణ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విద్య,కార్పొరేట్ సంస్థల్లో పెరుగుతున్న యోగ టీచర్ల అవసరాన్ని దృష్టిలోపెట్టుకుని ప్రామాణిక పద్ధతిలో యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు విస్తృతంగా కల్పించాలనే సంకల్పంతో పలు యోగ కోర్సులను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. అసిస్టెంట్ యోగ టీచర్ కేటగిరిలో యువతకు వంద గంటలపాటు శిక్షణ ఇచ్చి తదుపరి ప్రాక్టికల్ పరీక్ష, రాత పరీక్షలు నిర్వహిశీచి పతంజలి యోగ పీట్ నుండి సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. యోగ టీచర్ గా స్థిరపడి యోగసేవ కూడా చేసే వారికి ముఖ్య యోగ శిక్షకుల శిక్షణను పతంజలి యోగ పీట్ హరిద్వార్ పర్యవేక్షణలో అందిస్తామని, ఇలా శిక్షణ పొందిన వ్యక్తులు రోజు రెండుగంటలు ఉచిత యోగసేవలు సమాజానికి అందించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. వైసీబి కోర్సులను లెవెల్ 1 నుండి 4 వరకు శిక్షణ ఇచ్చి పరీక్షలు నిర్వహిశీచి ఆయుష్ డిపార్ట్మెంట్, యోగ సర్టిఫికేషన్ బోర్డు ద్వారా సర్టిఫికెట్ అందిస్తామని వివరించారు. ఇప్పటివరకు 22 బ్యాచులకు శిక్షణ ఇచ్చామని కృపాకర్ అన్నారు. పై రెండు కోర్సులు చేసిన వందలాదిమంది పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు,పీఎం శ్రీ స్కూళ్ళు, సీబీఎస్ఈ స్కూళ్ళు,ఆయుష్ విభాగం ఆరోగ్య కేంద్రాల్లో ఉద్యోగ అవకాశాలు పొందినట్లు కృపాకర్ తెలిపారు.అయితే ఈ నియామకాలకు సంబంధించి ఏదైన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ,డిప్లొమా, పీజీడిప్లొమా అడుగుతున్నారని, అందులో భాగంగానే సురవరం ప్రతాప రెడ్డి తెలుగు యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని చెప్పారు. గతంలో ఈ కోర్సులను వివిధ రాష్ట్రాలకు వెళ్లి చేయాల్సి వచ్చేదని, ఇకనుండి ఇక్కడే వాటిని పూర్తి చేయవచ్చని తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143